WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 230 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | ఆదివారం 17 ఆగస్టు 2025 | వెల : 2-00



## ఆ అధికారం కోర్టులకు లేదు

- బిల్లుల్ని ఆమోదించే విషయంలో రాష్ట్రపతికి,
- గవర్నర్లకు న్యాయస్థానం గడువు పెట్టలేదు
- అలా చేస్తే రాజ్యాంగపరమైన గందరగోళం
- సుప్రీంకోర్టుకు తేల్చిచెప్పిన కేంద్ర సర్కారు

5

# ఫ్రీ బస్.. సూపర్ సక్సెస్

- ఆడపడుచుల ప్రయాణ సంబరం.. అన్నిరూట్లలో భలే స్పందన
- నిండుగా కనిపించిన బస్సులు.. పూర్తి ఆక్యుపెన్సీతో రైట్.. రైట్
- జీరో టికెట్‌తో మహిళల్లో రిలీఫ్
- తగ్గిన ఖర్చుల్ని లెక్కేసుకుంటూ ఉత్సాహంగా గమ్యస్థానాలకు..
- అన్నిచోట్లా మహిళలదే పైచేయి
- రాజమహేంద్రిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం
- తొలి 30 గంటల్లో.. రూ.5 కోట్ల విలువైన జీరో టికెట్లు జారీ
- 12 లక్షల మంది మహిళలు,బాలికల ప్రయాణం



అమరావతి, స్వర్ణసాగరం

రాష్ట్రంలో ఫ్రీ బస్ సూపర్‌హిట్ కొట్టింది. ప్రయాణ ఖర్చులు...ఆటోలకు పెట్టే డబ్బులు.. రోజంతా కష్టపడితే వచ్చే డబ్బుల్లో రాకపోకలకు పెట్టాల్సిన వ్యయాలను బేరీజు వేసుకున్న ఆడపడుచుల కళ్ల నిండా కాంతులు! వదనాల్లో సంతృప్తి! అన్ని రూట్లలోనూ రైట్.. రైట్.. అంటూ మహిళలే సందడి చేశారు. బస్సుల్లో సాధారణంగా 'టికెట్ ప్లీజ్' అంటూ విజ్ఞప్తిచేసే కండక్టర్లు 'టికెట్ ఫ్రీ' అంటూ ప్రతి మహిళకూ జీరో ఫేర్ టికెట్ జారీ చేయడం కనిపించింది. ప్రభుత్వం అనుమతించిన గుర్తింపు కార్డులను మరిచి బస్సు ఎక్కిన మహిళలకు ఫ్రీ బస్ పట్ల అవగాహనను సిబ్బంది కల్పించారు. ఇలాంటివారు ఐదుశాతం కంటే తక్కువ - మిగతా2లో



## నేడు స్వదేశానికి శుభాంశు

- ప్రధాని మోదీని కలువనున్న వ్యోమగామి
- యాగ్జియం-4 మిషన్ కోసం అమెరికాలో గత ఏడాదిగా శిక్షణ పొందిన శుక్లా
- జూన్ 25న నింగిలోకి దూసుకెళ్లిన యాగ్జియం-4 మిషన్‌లోని నలుగురు వ్యోమగాముల్లో శుభాంశు శుక్లా ఒకరు

5



## ఓట్ చోరీపై తాడో పేడో!

- బిహార్‌లో నేటి నుంచి రాహుల్ 'ఓట్ అధికార్ యాత్ర'
- 20 జిల్లాల్లో 16 రోజులు
- పెద్ద ఎత్తున పాల్గొననున్న ఇండియా కూటమి పార్టీలు
- ఇది ఎస్ఐఆర్‌పై యుద్ధం
- భారత ప్రజాస్వామ్య చరిత్రలో మైలురాయి: కాంగ్రెస్

5

## 3 రోజుల పాటు కోస్తాలో అతి భారీ వర్షాలు

- సీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- 19న కోస్తాంధ్ర అంతటా మోస్తరు వర్షాలు
- అక్కడక్కడా భారీ వర్షాలు

అమరావతి, స్వర్ణసాగరం

దక్షిణ ఛత్తీస్‌గడ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా ఆదివారం నుంచి మంగళవారం వరకు రాష్ట్రంలో వర్షాలు పడతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సోమవారం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. వీటి ప్రభావంతో కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు, సీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. - మిగతా2లో





## అలాగైతే గందరగోళమే

- రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టులు నిర్దిష్ట గడువు నిర్దేశించలేవు
- లోటుపాట్లు ఉంటే రాజ్యాంగ ప్రక్రియ ద్వారా సరిదిద్దాలి
- ఒక వ్యవస్థ అధికారాల్లో మరో వ్యవస్థ జోక్యం తగదు
- సుప్రీంకోర్టుకు లిఖితపూర్వక వివరణ ఇచ్చిన కేంద్రం



## లచ్చన్న జీవితం ఆదర్శం

- గీత కార్మికులకు ఆదరణ 3.0 ద్వారా మోపెడ్లు
- హార్టీకల్చర్ కేంద్రంలో తాటి ఉత్పత్తుల తయారీ
- లచ్చన్న జయంత్యుత్సవంలో మంత్రి ఎస్. సవిత

విజయవాడ, స్వర్ణసాగరం

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న తన జీవితాంతం పాటుపడ్డారని మంత్రి సంజీవరెడ్డిగారి సవిత అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న 116వ రాష్ట్ర స్థాయి జయంత్యుత్సవం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో - మిగతా2లో

# ఎగువ కాఫర్ డ్యామ్ కుంగిపోయింది



**10 మీటర్ల వెడల్పు, 8 మీటర్ల లోతున భారీ గొయ్యి**
**భారీ వాహనాల రాకపోకల వల్లే కుంగిందంటున్న నిపుణులు**

- గుట్టుచప్పుడు కాకుండా మట్టి, రాళ్లుతో గొయ్యిని పూడ్చివేసిన అధికారులు
- తిరిగి రాకపోకలకు అనుమతి బాబు సర్కార్ పాపం.. పోలవరానికి శాపం
- ప్రధాన డ్యామ్ నిర్మాణానికి వీలుగా వరద ప్రవాహం మళ్లింపునకు నిర్మించిందే ఎగువ కాఫర్ డ్యామ్
- డ్యామ్ నిర్మాణ సామగ్రి సరఫరాకు మరో దారిని నిర్మించుకోని కాంట్రాక్టర్
- కమీషన్ల కోసం కాఫర్ డ్యామ్ మీదుగా రాకపోకలకు అనుమతి ఇచ్చిన సర్కారు
- గతంలోనూ కమీషన్ల కక్కుర్తితో ఎగువ కాఫర్ డ్యామ్ పునాది జెట్ గ్రౌటింగ్ వాల్ పనుల్లో అక్రమాలు
- 40 మీటర్లకు బదులు 20 మీటర్ల లోతుతోనే నిర్మాణం
- 2018లో వరదకు కోతకు గురై దెబ్బతిందని ఎత్తిచూపిన అంతర్జాతీయ నిపుణుల కమిటీ
- అయినా ఎగువ కాఫర్ డ్యామ్ పనులు చేపట్టి మధ్యలోనే వదిలేసిన నాటి చంద్రబాబు ప్రభుత్వం

అమరావతి/పోలవరం, స్వర్ణసాగరం

పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో చంద్రబాబు సర్కార్ తప్పిదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రధాన (ఎర్త్ కమ్ రాక్ ఫిల్) డ్యామ్ నిర్మాణానికి వీలుగా గోదావరి వరద ప్రవాహాన్ని స్పిల్ వే మీదుగా మళ్లించడానికి నిర్మించిన ఎగువ కాఫర్ డ్యామ్ తాజాగా కుంగిపోయింది. వాస్తవానికి దీనిపై భారీ వాహనాల రాకపోకలకు అనుమతించకూడదు. కానీ.. బట్రెస్ డ్యామ్, డయాఫ్రం వాల్ పనులకు అవసరమైన మట్టి, రాళ్లు, కంకర, సిమెంటును భారీ వాహనాల్లో ఎగువ కాఫర్ డ్యామ్ మీదుగానే సరఫరా చేస్తున్నారు. ఇందుకోసం కాఫర్ డ్యామ్‌ల మధ్య ప్రత్యేకంగా దారిని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌దే. కానీ.. కాంట్రాక్టర్‌కు లబ్ధి చేకూర్చి, కమీషన్లు వసూలు చేసుకోవడానికి ఎగువ కాఫర్ డ్యామ్ మీదుగానే భారీ వాహనాల్లో వాటిని సరఫరా చేయడానికి సర్కార్ అనుమతించింది. ఆ భారీ వాహనాల రాకపోకల వల్ల ప్రకంపనలు, ఒత్తిడి వల్ల ఎగువ కాఫర్ డ్యామ్ 10 మీటర్ల వెడల్పు, 8 మీటర్ల లోతున దిగువకు కుంగి పోయింది. శుక్రవారం ఉదయం దీన్ని గమనించిన అధికారులు గుట్టుచప్పుడు కాకుండా రాళ్లు, మట్టి వేసి పూడ్చివేశారు. మళ్లీ వాహనాల రాకపోకలకు అనుమతి ఇచ్చేశారు. ఈ పనులను పోలవరం ఎస్ఈ రామచంద్రరావు, ఏజెన్సీ ప్రతినిధులు పరిశీలించారు. ఎగువ కాఫర్ డ్యామ్ భద్రతపై చంద్రబాబు సర్కార్ చిత్తశుద్ధి లోపం మరోసారి బహిర్గతమైందని సాగునీటి రంగ నిపుణులు ఎత్తి చూపుతున్నారు. గోదావరికి 2017లో వరద ప్రవాహం ముగిశాక ఎగువ, దిగువ

- మిగతా2లో

# అలాగైతే గందరగోళమే

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

రాష్ట్రాల శాసనసభల్లో ఆమోదించి, పంపించిన బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానాలు నిర్దిష్ట గడువు(టైమ్‌లైన్) విధించడం వల్ల రాజ్యాంగపరమైన గందరగోళం తలెత్తుతుందని కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. బిల్లులకు సమ్మతి తెలియజేసే లేదా తిప్పి పంపించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించే అధికారం కోర్టులకు ఉండదని స్పష్టంచేసింది. ఒకవేళ గడువు విధిస్తే రాష్ట్రపతి, గవర్నర్ల అత్యున్నత స్థానాన్ని, గౌరవాన్ని తగ్గించినట్లు అవుతుందని అభిప్రాయపడింది. రాష్ట్రపతి, గవర్నర్ల విధుల్లో లోటుపాట్లు ఉంటే, వారు సక్రమంగా స్పందించకపోతే న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడం సరైంది కాదని వెల్లడించింది. రాజ్యాంగపరమైన ప్రక్రియ ద్వారా ఆ లోటుపాట్లు సరిదిద్దాలని తెలియజేసింది. సమ్మతి కోసం రాష్ట్రాల అసెంబ్లీల నుంచి వచ్చిన బిల్లుల విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టులు గడువు నిర్దేశించవచ్చా? అనే దానిపై అభిప్రాయాలు తెలియజేయాలంటూ సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచిస్తూ నోటీసులు జారీ సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇటీవల లిఖితపూర్వక వివరణను సుప్రీంకోర్టుకు సమర్పించారు. ఈ వివరణలో కేంద్రం ఏం చెప్పిందంటే...



**రాజ్యాంగ రూపకర్తలు అవి ఆశించలేదు**

"ప్రభుత్వంలో భాగమైన ఒక వ్యవస్థ రాజ్యాంగం తనకు అప్పగించని విధులు నిర్వర్తించాలని చూస్తే అది చివరకు రాజ్యాంగపరమైన గందరగోళానికే దారితీస్తుంది. ఒక వ్యవస్థ విఫలమైతే లేదా నిష్క్రియాత్మకంగా వ్యవహరిస్తే లేదా పొరపాట్లు చేస్తే... మరో వ్యవస్థ అందులో కలుగుజేసుకోవడం తగదు. ఒక వ్యవస్థకు రాజ్యాంగం ఇచ్చిన అధికారాలను మరో వ్యవస్థ చెలాయించడం చెల్లదు. రాజ్యాంగం ప్రకారం వ్యవస్థలకు వాటికంటూ ప్రత్యేక అధికారాలు ఉంటాయి. ఎవరైనా ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసినప్పుడు లేదా సంస్థల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమైన సందర్భాల్లో కూడా ఒక వ్యవస్థకు లేని అధికారాలు చెలాయించడానికి అనుమతి ఇస్తే రాజ్యాంగపరమైన విపరిణామాలే సంభవిస్తాయి.

**లేని అధికారాలను కల్పించడం లేదు**

రాజ్యాంగం మన దేశంలో చట్టబద్ధమైన పాలనను స్థిరపర్చింది. వ్యవస్థల మధ్య సున్నితమైన సమతౌల్యాన్ని నిర్దేశించింది. రాష్ట్రపతి, గవర్నర్లకు సుప్రీంకోర్టు గడువులు విధిస్తే గనుక ఆ సమతౌల్యాన్ని నీరుగార్చినట్లే అవుతుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 అనేది కోర్టులకు లేని అధికారాలను కల్పించడం లేదు. రాజ్యాంగ, శాసన విభాగాల బాధ్యతలు, అధికారాల్లో కోర్టులు జోక్యం చేసుకోలేవు. రాష్ట్రపతి, గవర్నర్లది రాజకీయంగా అత్యున్నత స్థాయి.

**చెక్స్ అండ్ బ్యాలెన్సెస్ ఉన్నప్పటికీ..**

ఆర్టికల్ 200, 201లు రాష్ట్రపతి, గవర్నర్లకు ఎలాంటి టైమ్‌లైన్ విధించడం లేదు. బిల్లుల విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు ప్రత్యామ్నాయాల గురించి మాత్రమే అవి చెబుతున్నాయి. రాజ్యాంగానికి లోబడి ఒక వ్యవస్థను మరో వ్యవస్థ అదుపు చేసే విధానం(చెక్స్ అండ్ బ్యాలెన్సెస్) ఉన్నప్పటికీ అదే రాజ్యాంగం ప్రకారం సమాజంలో మూడు మూల స్తంభాలైన శాసన, కార్యనిర్వహక, న్యాయ విభాగాలకు వాటికే సంబంధించిన ప్రత్యేక అధికారాలు (జోన్లు) ఉంటాయి. మరో విభాగం అందులో వేలుపెట్టలేదు. రాష్ట్రపతి, గవర్నర్లకు సైతం వారికే ప్రత్యేకమైన అధికారాలు, అత్యున్నత హోదాలు ఉంటాయని గుర్తుంచుకోవాలి".

# ఓట్ చోరీపై తాడో పేడో!

స్వర్ణసాగరం పట్నా

'ఓట్ చోరీ'పై తాడో పేడో తేల్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమస్థాయిలో విజృంభించేందుకు సిద్ధమైంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎసఐఆర్) పేరిట 65 లక్షల ఓట్లను తొలగించడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ.. దీనిని మరింత తీవ్రతరం చేయనుంది. ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యాన్ని తెలియజేయడంతోపాటు, ఎస్ఐఆర్ ద్వారా ఓటు హక్కుపై జరుగుతున్న దాడిని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదివారం నుంచి 'ఓట్ అధికార్' పేరుతో యాత్ర చేపట్టనున్నారు. సెప్టెంబరు 1వ తేదీ వరకు నిర్వహించే ఈ యాత్ర మొత్తం 16 రోజులు పాటు 20 జిల్లాల్లో కొనసాగుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు అఖిలేశ్ ప్రసాద్ సింగ్ తెలిపారు. శనివారం ఆయన పట్నాలో మాట్లాడుతూ... యాత్ర జరిగే 16 రోజుల పాటు రాహుల్ గాంధీ బిహార్‌లోనే ఉంటారని, సెప్టెంబరు 1న రాష్ట్ర రాజధాని పట్నాలో యాత్ర ముగియనుందని వివరించారు. "ఓట్ అధికార్ యాత్రను ససారం నుంచి ఆదివారం రాహుల్ గాంధీ ప్రారంభిస్తారు. దీనికి సంబంధించిన అన్ని అనుమతులు ఇప్పటికే తీసుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా బ్లాక్ తరపున నిర్వహించే ఈ యాత్రను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. సుమారు 15 రోజుల పాటు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. యాత్రను ముందుండి నడిపించనున్నారు. ఈ నెల 20, 25, 31 తేదీల్లో మినహా.. మిగిలిన అన్ని రోజులు యాత్ర కొనసాగుతుంది. తొలిరోజు యాత్రలో రాహుల్‌తో కలిసి ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సహా ఇండీ కూటమి నేతలు పాల్గొంటారు. మాతో కలిసివచ్చే ఇతర పార్టీల నాయకులను కూడా కలుపుకొని వెళ్తాం." అని అఖిలేశ్ ప్రసాద్ సింగ్ అన్నారు. ఈ యాత్రను ఎస్ఐఆర్‌పై యుద్ధంగా అభివర్ణించారు. మరో నేత పవన్ ఖెరా మాట్లాడుతూ.. ఈయాత్ర భారత ప్రజాస్వామ్య చరిత్రలో అతిపెద్ద మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. "ఓటు దొంగిలించడమేకాదు.. ప్రజల గుర్తింపును కూడా దొంగిలిస్తున్నారు." అని ఖెరా విమర్శించారు.



**చంద్రబాబూ ఆందోళన వ్యక్తం చేశారు**

ఓట్ల అక్రమాలపై వీధుల్లోకి రావడం తప్ప.. తమకు మరో మార్గం లేకుండా పోయిందని అఖిలేశ్ ప్రసాద్ సింగ్ అన్నారు. ఈ విషయంపై పార్లమెంటులో చర్చించాలని కోరినా తమ విజ్ఞప్తిని పెడ చెవిన పెడుతున్నారని అన్నారు. అందుకే ప్రజల మధ్యకు రావాలని నిర్ణయించుకున్నామన్నారు. ఎన్నికల సంఘం వ్యవహారం... రాజ్యాంగం మూరు?లు, మోసగాళ్ల నుంచి అతిపెద్ద ముప్పును ఎదుర్కొంటుందని అంబేద్కర్ చేసిన హెచ్చరికను గుర్తుకు తెచ్చేలా ఉందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్‌పై అన్ని పార్టీలూ ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని అఖిలేశ్ ప్రసాద్ సింగ్ అన్నారు. వీటిలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కూడా ఉన్నాయని, ఏపీ సీఎం చంద్రబాబు కూడా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. ఎస్ఐఆర్ పేరుతో లక్షల మంది ఓట్లను జాబితాల నుంచి తొలగిస్తుండడం పట్ల ప్రతి ఒక్కరిలోనూ ఆవేదన ఉందన్నారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కూడా ఎస్ఐఆర్‌పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, ఈ విషయాన్ని తనకు స్వయంగా ఆయన చెప్పారని అఖిలేశ్ ప్రసాద్ సింగ్ సంచలన వ్యాఖ్య చేశారు. అయితే.. బయట మాత్రం పార్టీలైన్‌కు అనుగుణంగా గిరిరాజ్ మాట్లాడుతున్నారని అన్నారు.

**ఇక, జరగనివ్వం: రాహుల్**

ఓట్ల చోరీ ఇకపై జరగనివ్వబోమని, ప్రజలు మేల్కొన్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటును తస్కరించడమంటే.. హక్కులను తస్కరించడమేనని చెప్పారు. "ఏమాత్రం అలికిడి లేకుండా ఓట్లు తస్కరించేస్తున్నారు. కానీ, ప్రజలు ఇప్పుడు మేల్కొన్నారు. ఇకపై చోరీ జరగదు. మన హక్కులు కాపాడుకునేందుకు, ఓట్ చోరీపై ఐక్యగళం వినిపిద్దాం." అని రాహుల్ వ్యాఖ్యానించారు. కాగా, 'ఓటు చోరీ ఆపండి' పేరుతో భారత యువజన కాంగ్రెస(ఐవైసీ) శనివారం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఐవైసీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాల్లోని ఓటర్ల వివరాలను అధికారిక జాబితాతో పోల్చి సరిచూడనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఐవైసీ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్.. జమ్ము ఉత్తర నియోజకవర్గంలో లాంఛనంగా ప్రారంభించారు.

**చోరీపై 'లాపతా ఓట్' వీడియో**

ఓట్ చోరీపై శనివారం రాహుల్ 'లాపతా ఓట్'(ఓటు కోల్పోయిన) పేరుతో 'ఎక్స్'లో ఓ వీడియోను షేర్ చేశారు. దీనిలో ఓ వ్యక్తి పోలీసు స్టేషన్‌కు వచ్చి.. తన ఓటు చోరీ చేశారిని, తనదే కాకుండా.. లక్షల మంది ఓట్లు కూడా చోరీ చేశారని ఫిర్యాదు చేస్తాడు. దీంతో పోలీసులు తమ సంగతేంటని వారి ఓట్లను పరిశీలించుకుంటారు. అయితే, జాబితాలో వారి ఓట్లు కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోవడంతో వీడియో ముగుస్తుంది. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ.. ఓట్ చోరీని 'డూ ఆర్ డై'(జీవించడమా-మరణించడమా)గా పేర్కొంది.

యాత్ర జరిగే రోజులు : 16
కొనసాగనున్న జిల్లాలు : 20
మొత్తం దూరం : 1300 కి.మీ.

**రాహుల్ ఆరోపణలపై నేడు ఈసీ స్పష్టత!**

**ఢిల్లీలో విలేకర్ల సమావేశం నిర్వహించనున్న ఎన్నికల సంఘం**

ఓట్ చోరీ ఆరోపణల నేపథ్యంలో ఎన్నికల సంఘం(ఈసీ) ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ మీడియా సమావేశం అజెండా ఏమిటనేది అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ప్రతిపక్షాల నిరసన, ఆరోపణల మీద సమాధానం ఇవ్వటం కోసమే నిర్వహిస్తున్నట్లు ఈసీ వర్గాలు వెల్లడించాయి. ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించటానికి తప్ప ఇతర అంశాలపై ఈసీ విలేకరుల సమావేశం జరపటం చాలా అరుదు. బిహార్‌లో రాహుల్ చేపట్టనున్న 'ఓట్ అధికార్ యాత్ర' ఆదివారం నుంచే ప్రారంభం కానుండటం గమనార్హం. మరోవైపు, ఆరోపణలపై రుజువులు సమర్పించాలని రాహుల్ గాంధీకి నోటీసులిచ్చిన ఎన్నికల సంఘం అధికారులు బీజేపీ నేత అనురాగ్ ఠాకూర్ చేసిన ఆరోపణలపైన కూడా ఎందుకు నోటీసులివ్వలేదని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. దేశంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు గెల్చిన నియోజకవర్గాల్లో నకిలీ ముస్లిం ఓటర్లు ఉన్నారని, ఆ ఓట్లతోనే వారు గెలిచారని, వారి ఎన్నికను రద్దు చేయాలని అనురాగ్ ఈ నెల 14న ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ నేత పవన్‌ఖేరా స్పందిస్తూ.. ఈసీ ఎలక్ట్రానిక్ డేటా ఇవ్వకపోవటం వల్ల ఒక్క మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో డేటాను విశ్లేషించేందుకే తమకు 6 నెలల సమయం పట్టిందని, అనురాగ్ ఠాకూర్‌కు మాత్రం ఆరు లోక్‌సభ సీట్ల తాలూకు ఎలక్ట్రానిక్ డేటా ఎలా లభించిందని ప్రశ్నించారు. ఆయనకు ఈసీ నోటీసులు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఇదిలా ఉండగా, ఓట్లచోరీ అంశంపై ఆరోపణలకు సంబంధించి రాహుల్‌గాంధీ ఈసీకి అఫిడవిట్ సమర్పించాల్సిన అవసరం లేదని, ముసాయిదా ఓటర్ల జాబితా పేర్లపై అభ్యంతరాలు లేవనెత్తినప్పుడు మాత్రమే అఫిడవిట్ అవసరమని ఎన్నికల మాజీ సీఈసీ ఓపీ రావత్, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ ఆచారి స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై ఈసీ ఆదివారం సమావేశంలో వివరణ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

## నేడు స్వదేశానికి శుభాంశు

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లో గడిపి చరిత్ర సృష్టించిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా ఆదివారం అమెరికా నుంచి స్వదేశానికి రానున్నారు. యాగ్జియం-4 మిషన్ కోసం అమెరికాలో గత ఏడాదిగా శిక్షణ పొందిన శుక్లా ముందుగా ఢిల్లీలో ప్రధాని మోదీని కలుసుకుంటారు. అనంతరం, యూపీలోని సొంతూరు లక్నోకు బయలుదేరి వెళతారు. ఆ తర్వాత అక్టోబర్‌లో మొదలయ్యే గగన్‌యాన్ మిషన్ శిక్షణలో పాల్గొంటారు. అమెరికాలోని ఫ్లోరిడా నుంచి జూన్ 25న నింగిలోకి దూసుకెళ్లిన యాగ్జియం-4 మిషన్‌లోని నలుగురు వ్యోమగాముల్లో శుభాంశు శుక్లా ఒకరు. జూన్ 26వ తేదీ నుంచి ఐఎస్ఎస్‌లో పలు ప్రయోగాలను విజయవంతంగా పూర్తి చేసుకుని, తిరిగి జూలై 15న భూమిపైకి చేరుకున్నారు. శనివారం శుభాంశు విమానంలో కూర్చుని చిరునవ్వులు చిందిస్తున్న ఫొటోను ఇన్‌స్టాలో షేర్ చేశారు. 'నేను స్వదేశానికి చేరుకునేందుకు విమానంలో కూర్చు న్నప్పుడు, మిశ్రమ భావోద్వేగాలు కలిగాయి. గత ఏడాదికాలంలో నా స్నేహితులు, కుటుంబసభ్యులుగా ఉన్న అద్భుతమైన వ్యక్తులను విడిచిపెట్టాల్సి వస్తున్నందుకు ఓ వైపు బాధ, మిషన్ తర్వాత మొదటిసారిగా నా స్నేహితులు, కుటుంబ సభ్యులు, దేశంలోని ప్రతి ఒక్కరినీ కలవబోతున్నందుకు మరో వైపు ఉత్సాహం ఉన్నాయి. జీవితం అంటే ఇదేనేమో అని అనుకుంటున్నాను'అని శుక్లా పేర్కొన్నారు. శుక్రవారం హూస్టన్‌లోని భారత కాన్సులేట్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో శుక్లాతోపాటు వ్యోమగామిగా ఎంపికైన ప్రశాంత్ నాయర్ కూడా పాల్గొన్నారు.

## ఆ అధికారం కోర్టులకు లేదు

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

రాష్ట్ర ప్రభుత్వాలు శాసనసభల్లో ఆమోదించి, పంపే బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి గవర్నర్లకు, రాష్ట్రపతికి గడువు విధించడం సరికాదని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. దీనివల్ల రాజ్యాంగపరమైన గందరగోళం ఏర్పడే ప్రమాదం ఉందని.. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానానికి సమర్పించిన లిఖితపూర్వక వాదనల్లో అభిప్రాయపడింది. రాష్ట్రాల బిల్లులపై ఆమోదం తెలిపే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్ల విచక్షణాధికారాలకు సంబంధించి.. రాజ్యాంగంలోని 200, 201 అధికరణల్లో ఎలాంటి కాలపరిమితీ లేదని గుర్తుచేసింది. ఈ అధికరణల కింద లభించిన అధికారాలను యాంత్రికంగా అమలు చేయడం సాధ్యం కాదని, వాటిని రాజ్యాంగ బాధ్యతల్లో భాగంగా బావించాలని కేంద్రం తెలిపింది. గవర్నర్లకు, రాష్ట్రపతికి.. ఉద్దేశపూర్వకంగానే రాజ్యాంగంలో ఎలాంటి కాలపరిమితీ నిర్దేశించలేదని.. అలా గడువు విధించడం వల్ల రాజ్యాంగ బాధ్యతలను వారు సరిగా నిర్వహించలేరని తెలిపింది. న్యాయ పరమైన ఆదేశాల ద్వారా కాల పరిమితిని నిర్దేశించడం సరైంది కాదని, అందుకు రాజ్యాంగంలో సవరణ చేయాల్సి ఉంటుందని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీం కోర్టుకు స్పష్టం చేశారు. కాలపరిమితి అంశం 368 అధికరణ కింద పూర్తిగా పార్లమెంట్ అధికార పరిధిలోకి వస్తుందని స్పష్టంగా రాజ్యాంగ సవరణ చేయకుండా ఎలాంటి గడువూ విధించలేరని ఆయన వెల్లడించారు. జాతీయ ప్రయోజనాలు, జాతీయ స్థాయిలో ప్రజల అభిప్రాయాలను గవర్నర్లు/రాష్ట్రపతి ప్రతిబింబిస్తారని.. గవర్నర్లు కేవలం కేంద్ర దూతలు కారని పేర్కొన్నారు. 200 అధికరణలో.. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లుల విషయంలో గవర్నర్ల విధులకు సంబంధించి ఆమోదం, నిలిపివేయడం, పెండింగ్‌లో ఉంచడం, తిరిగి పంపించడం మొదలైన నాలుగు స్పష్టమైన చర్యలను మాత్రమే సూచించారని, ఒక్కో పదానికీ వేర్వేరు అర్థాలు, వేర్వేరు అధికారాలు ఉన్నాయని వివరించారు. గవర్నర్ తన విచక్షణ ప్రకారం ఆమోదం తెలపవచ్చునని చెప్పారు. 142 అధికరణ కింద పూర్తి న్యాయం చేయడానికి సుప్రీంకోర్టుకు అధికారాలు ఉన్నప్పటికీ.. రాజ్యాంగ నిబంధనలు అధిగమించి అది అధికారాలను ఉపయోగించలేదని తుషార్ మెహతా లిఖిత పూర్వకంగా స్పష్టం చేశారు. "రాజ్యాంగంలోని ఒక అంగం విఫలమైందనో, పని చేయట్లేదనో, తప్పు చేసిందనో అనుకున్నా.. ఆ కారణంగా మరో అంగం తనకు రాజ్యాంగం ఇవ్వని అధికారాలను తీసుకోవడం సరికాదు. ప్రజాహితం పేరుతోనో..ఆ వ్యవస్థ సరిగా పనిచేయడంలేదనో.. రాజ్యాంగ సిద్ధాంతాలు అలా చెబుతున్నాయనో.. మరో అంగం తనకు లేని హక్కులను దఖలుపరచుకోవడానికి అనుమతించకూడదు. అలా అనుమతిస్తే రాజ్యాంగ నిర్మాతలు సైతం ఊహించని రాజ్యాంగ అస్తవ్యస్తతకు దారితీస్తుంది" అని తేల్చిచెప్పారు. బిల్లుల ఆమోదానికి సంబంధించి గవర్నర్, రాష్ట్రపతి విచక్షణాధికారాలపై సుప్రీంకోర్టు సోమవారం విచారించనున్న నేపథ్యంలో కేంద్రం తన అభిప్రాయాన్ని నిష్పష్టంగా చెప్పడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే, రాష్ట్రపతి ముర్ము సుప్రీంకోర్టు లేవనెత్తిన అంశాలపై న్యాయపరమైన అభిప్రాయాన్ని కోరిన విషయం తెలిసిందే.

## కోటి ఉద్యోగాలు.. పరిశ్రమలకు ఉచిత భూములు..
## నితీష్ ఎన్నికల హామీలివే..



పట్నా: బీహార్‌లో ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం నితీష్ కుమార్ పలు ఎన్నికల హామీలను గుప్పించారు. తమ ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో యువతకు కోటి ఉద్యోగాలు కల్పిస్తుందన్నారు. 2020లో 'సాత్ నిశ్చయ్-2' కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యల మేరకు ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర ఉపాధి మార్గాల ద్వారా ప్రభుత్వం ఇప్పటికే 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని సిఎం వివరించారు. సీఎం నితీష్ కుమార్ తన 'ఎక్స్' ఖాతాలో తమ ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలను తెలియజేశారు. తమ ప్రభుత్వం కొత్త వ్యాపారాలకు ప్రోత్సాహకాలను అందిస్తుందని, బీహార్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే వ్యవస్థాపకులకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందిస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో కోటి మంది యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బీహార్‌లో పరిశ్రమలను ప్రోత్సహించేందుకు సీఎం నితీష్ కుమార్ చేసిన ప్రధాన హామీలివే..

**ప్రోత్సాహకాలు రెట్టింపు**

మూలధన సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ, జీఎస్టీ రీయంబర్స్‌మెంట్ కోసం అందించిన మొత్తాన్ని రెట్టింపు చేయడం.

**పరిశ్రమలకు భూమి**

పరిశ్రమల స్థాపన కోసం ప్రతి జిల్లాలో భూమిని కేటాయించనున్నారు.

**ఉపాధికి ఉచిత భూమి**

అధికంగా ఉపాధిని కల్పించే పరిశ్రమలకు ఉచితంగా భూమి ఇవ్వనున్నారు.

**భూ వివాదాల పరిష్కారం**

పరిశ్రమల కోసం కేటాయించిన భూమికి సంబంధించిన ఏవైనా వివాదాలు వెంటనే పరిష్కరించనున్నారు.

**కాలపరిమితి ప్రయోజనాలు**

ఈ ప్రయోజనాలు రాబోయే ఆరు నెలల్లో పరిశ్రమలను స్థాపించే వ్యవస్థాపకులకు అందనున్నాయి.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# రైతుల అభిమానం చూరగొనేలా సేవ చేయాలి

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- 30 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నూతన త్రిసభ్య కమిటీ ప్రతినిధులకు ఎమ్మెల్యే సన్మానం

అవనిగడ్డ, స్వర్ణసాగరం

పీఏసీఎస్ అధ్యక్షులు రైతుల అభిమానం చూరగొనేలా సేవ చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని 30 సహకార సంఘాలకు నూతనంగా నియమితులైన త్రిసభ్య కమిటీ అధ్యక్షులకు, సభ్యులకు అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతులకు సేవ చేసేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి సంఘాల ప్రతినిధులు సమర్ధవంతంగా పనిచేయడంతో ఇటీవల వచ్చిన భారీ వర్షాల ముంపు సమస్యను విజయవంతంగా పరిష్కరించినట్లు తెలిపారు. గ్రామీణ వ్యవస్థలో కీలకమైన వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలిచే మరొక కీలక రంగమైన సహకార వ్యవస్థలో ప్రభుత్వంచే నియమితులైన త్రిసభ్య కమిటీ ప్రతినిధులు తమ సంఘ పరిధిలోని రైతుల అభిమానం పొందేలా విధులు నిర్వహించాలని సూచించారు. సంఘ ఆర్థిక వ్యవహారాలు బాధ్యతగా నిర్వహించాలన్నారు. గత పాలకవర్గాల హయాంలో జరిగిన రుణాల జారీ, ఆర్థిక లావాదేవీలను సమగ్రంగా పరిశీలించి, గత సొసైటీ పాలకుల పాపాలు తమకు శాపాలుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత నెలకొన్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రైతుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత మేరకు యూరియా సరఫరా చేస్తోందని, నూతన సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రతినిధులు తమ రైతాంగానికి యూరియా సరఫరా క్రమ పద్ధతిలో నిర్వహించాలని సూచించారు. అటు రైతులకు సేవ చేస్తూనే, మరోవైపు తమ గ్రామాల్లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ముప్పై సహకార సంఘాల త్రిసభ్య కమిటీ అధ్యక్షులు, సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, పీసీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నందూరి రాజేంద్ర కుమార్ (రాజా), నియోజకవర్గ కో-కన్వీనర్ టీవీ గిరి, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, యాసం చిట్టిబాబు, నడకుదుటి జనార్ధనరావు, జనసేన మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, బీజేపీ సీనియర్ నాయకులు భోగాది చంద్రశేఖర్, దొండపాటి శ్రీనివాస్, వేములపల్లి శ్రీహరి, వీ.జోషి, బీజేపీ మండల అధ్యక్షులు గుడివాక శివాజీ, శోభిల ఏడుకొండలు, సనకా ప్రశాంత్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఎగువ కాఫర్ డ్యామ్ కుంగిపోయింది

-మొదటిపేజీ తరువాయి

కాఫర్ డ్యామ్‌ల పునాది జెట్ గ్రౌటింగ్ వాల్‌లను 2018 జూన్ నాటికి అప్పటి చంద్రబాబు సర్కార్ పూర్తి చేసింది. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ నిర్మించే ప్రదేశంలో కమీషన్ల కక్కుర్తితో ఇసుక సాంద్రతను తప్పుగా లెక్కించి.. 40 మీటర్ల లోతుతో నిర్మించాల్సిన జెట్ గ్రౌటింగ్ వాల్‌ను 20 మీటర్ల లోతుతో నిర్మించింది. గోదావరి ప్రవాహం ప్రభావం జెట్ గ్రౌటింగ్ వాల్‌పై పడకుండా ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో 2018లో గోదావరి వరదలకు ఎగువ కాఫర్ డ్యామ్ జెట్ గ్రౌటింగ్ వాల్ 200 నుంచి 260 మీటర్ల మధ్య కోతకు గురై దెబ్బతింది. 20 మీటర్ల లోతుతో నిర్మించిన జెట్ గ్రౌటింగ్ వాల్ పటిష్టంగా ఉందో లేదో తెలుసుకోకుండానే ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల పనులను 2018 డిసెంబర్‌లో ప్రారంభించి.. 2019 మార్చి నాటికి పూర్తి చేయలేక ఇరు వైపులా ఖాళీ ప్రదేశాలను వదిలేసిందని అంతర్జాతీయ నిపుణుల కమిటీ ఎత్తిచూపింది. దీనివల్లే ఎగువ కాఫర్ డ్యామ్‌లో భారీ ఎత్తున సీపేజీ (లీకేజీ) సమస్య ఉత్పన్నమైందని, ఇది ఎగువ కాఫర్ డ్యామ్ భద్రతను ప్రశ్నార్థకం చేసిందని స్పష్టం చేసింది. ఎగువ కాఫర్ డ్యామ్ భద్రతకు బట్రెస్ డ్యామ్‌ను నిర్మించాలని సూచించింది. దాంతో రూ.వందల కోట్లు వెచ్చించి బట్రెస్ డ్యామ్‌ను నిర్మించాల్సి వచ్చిందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

**వెంటాడుతున్న పాపాలు**

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు పాపాలు వెంటాడుతూనే ఉన్నాయి. విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టును వంద శాతం ఖర్చుతో కేంద్రమే పూర్తి చేసి రాష్ట్రానికి అప్పగించాలి. కానీ.. కమీషన్ల కక్కుర్తితో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దిక్సూచిగా నిలిచే ప్రత్యేక హోదాను కేంద్రానికి తాకట్టు పెట్టి.. 2016 సెప్టెంబర్ 7న పోలవరం నిర్మాణ బాధ్యతలను అప్పటి చంద్రబాబు సర్కార్ దక్కించుకుంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సీడబ్ల్యూసీ (కేంద్ర జల సంఘం) సూచించిన విధానాన్ని తుంగలో తొక్కి.. కమీషన్లు వచ్చే పనులనే చేపట్టింది.



గోదావరి వరద ప్రవాహాన్ని మళ్లించేలా స్పిల్ వే, స్పిల్ ఛానల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను పూర్తి చేయకుండానే ప్రధాన డ్యామ్ గ్యాప్%-%2 పునాది డయా ఫ్రం వాల్‌ను నిర్మించింది. దీంతో 2017, 2018 గోదావరి వరదల ఉధృతికి డయా ఫ్రం వాల్ దెబ్బతింది. ప్రధాన డ్యామ్ నిర్మాణ ప్రాంతం కోతకు గురైంది. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను పూర్తి చేయలేక.. ఇరు వైపులా ఖాళీ ప్రదేశాలను వదిలేసి, 2019 ఫిబ్రవరి నాటికి చేతులెత్తేసింది. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లలో వదిలేసిన ఖాళీలు అంటే 2,400 మీటర్ల వెడల్పుతో ప్రవహించాల్సిన గోదావరి వరద 800 మీటర్లకు కుదించుకుపోయి ప్రవహించడం వల్ల వరద ఉధృతి మరింత పెరిగి ప్రధాన డ్యామ్ నిర్మాణ ప్రాంతం కోతకు గురైంది. 2019 మే 30న అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ ప్రభుత్వం.. చంద్రబాబు సర్కార్ తప్పిదాలను సరిదిద్ది.. స్పిల్ వే, స్పిల్ ఛానల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను పూర్తి చేసి గోదావరి ప్రవాహాన్ని స్పిల్ వే మీదుగా మళ్లించింది. కుడి, ఎడమ కాలువలను జలాశయంతో అనుసంధానం చేసే కనెక్టివిటీలను పూర్తి చేసి.. ఎడమ కాలువలో కీలకమైన నిర్మాణాలను పూర్తి చేసి.. కేంద్రంతో చర్చించి నిధుల సమస్యను పరిష్కరించింది. నిర్వాసితులకు పునరావాసం కల్పించి పోలవరం ప్రాజెక్టుకు జీవంపోసింది. చంద్రబాబు సర్కార్ 2016%-%18 మధ్య కమీషన్ల కక్కుర్తితో చారిత్రక తప్పిదాలకు పాల్పడకపోయి ఉంటే 2023 నాటికే వైఎస్ జగన్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పూర్తి చేసి ఉండేదని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# వైసీపీ వాళ్లు చెప్పారు... టీడీపీ వాళ్లు చేసి చూపించారు

విజయవాడ

పులివెందులలో జెడ్పీ ఎన్నికల్లో ఘోర పరాభవానికి కుప్పంలో లింక్ ఉందా..అప్పటి అత్యుత్సాహమే ఇప్పటి ఓటమికి కారణమైందా అన్నవిశ్లేషణలు వస్తున్నాయి. 2021 స్థానిక ఎన్నికల్లో కుప్పంను కొల్లగొట్టి.. వై నాట్ కుప్పం అంటూ చేసిన అతి చర్యలవల్లే ఇప్పుడు జగన్ పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందని తెలుగుదేశం అంటోంది. వై నాట్ 175 అంటూ అప్పట్లో జగన్ కుప్పం ను కూడా కలుపుకునే అన్నారు. దానికి ప్రతిగా చంద్రబాబు వైనాట్ పులివెందుల అంటూ సవాల్ చేశారు.అప్పట్లో జగన్ అయినా.. చంద్రబాబు అయినా కూడా ముఖాముఖీగా వాళ్ల నియోజకవర్గాలను కూడా ఓడిస్తామని సవాల్ చేశారు. అది జరగలేదు కానీ.. ఏడాది తర్వాత పులివెందులలో వైసీపీని టీడీపీ చావు దెబ్బ కొట్టింది. వైఎస్ కుటుంబానికి ఓటమంటే తెలియని పులివెందులలో అదీ ఆ మండలంలో వైసీపీని డిపాజిట్ కూడా రాకుండా ఓడించడం వెనుక చాలా సంగతే ఉంది. క్యాడర్ కష్టపడిందా.. అధికారంతో అక్రమాలు చేసిందా.. ప్రత్యర్థులను భయపెట్టిందా.. లేక జగన్‌పైనే వ్యతిరేకత వచ్చిందా.. ఇలా ఎన్నిరకాల వాదనలున్నా.. సరే మొత్తానికి ఆన్ రికార్డ్ టీడీపీ అక్కడ గెలిచింది. దీనికి కారణం కుప్పం..సాధారణంగా ముఖ్యమంత్రి అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీలు అంత దృష్టి పెట్టవ్.. వాళ్ల ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న నేత నియోజకవర్గంలో రాజకీయ ఫిరాయింపులని ప్రోత్సహించడం లాంటివి కూడా చేయరు.. అదంతా వైఎస్ చంద్రబాబు జమానా వరకూ సాగింది. ఆ తర్వాత పరిస్థితులు మారిపోయాయి. 2017లో కడప జిల్లాలో బీటెక్ రవిని స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా టీడీపీ గెలిపించుకోగలిగింది. చంద్రబాబు తన జిల్లాలో రాజకీయం చేస్తే.. జగన్ ఏకంగా ఆయన నియోజకవర్గంలోనే చేశారు. 2021 స్థానిక ఎన్నికల్లో కుప్పం మునిసిపాలిటీతో పాటు.. నియోజకవర్గంలోని అన్ని జెడ్పీటీసీలను.. ఎంపీటీసీలను కూడా వైసీపీ కైవసం చేసుకుంది.పులివెందులలో టీడీపీ దౌర్జన్యాలు చేసిందని.. ఓటర్లను బయటకు రానివ్వకుండా రిగ్గింగ్ చేసుకుందని వైసీపీ ఆరోపిస్తోంది. మరి ఆ రోజు.. కుప్పంలో జరిగింది కూడా అదే. కుప్పం మునిసిపల్ ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలపై దాడులు జరిగాయి. జర్నలిస్టులను కూడా కొట్టారు. ఆ నియోజకవర్గం మొత్తం టీడీపీ బయటకు రాకుండానే చేశారు.కుప్పంలో చంద్రబాబు అప్పటికే 7సార్లు ఎమ్మెల్యే. ప్రత్యర్థి పార్టీకి అంతగా పట్టు లేదు. కానీ 2021లో కుప్పం పరిధిలోని 89 పంచాయతీల్లో వైసీపీ 74చోట్ల గెలిచింది. నియోజకవర్గంలోని 4 మండలాలు వైసీపీ పరం అయ్యాయి. ఇక నాలుగు జెడ్పీటీసీ స్థానాల్లో అయితే.. ఏకంగా 17వేలు, 16వేలు, 11 వేల చొప్పున మెజార్టీలు వచ్చాయి. 68 ఎంపీటీసీ స్థానాల్లో 63 వైసీపీవే..! పెద్దిరెడ్డి కుప్పంలోనే క్యాంప్ వేసి మరీ ఎన్నికల్లో ఈ రిజల్ట్ తెప్పించారు. "చంద్రబాబు ఇలాకాలో 90శాతానికి పైగా సీట్లు అప్పట్లో వైసీపీ తన ఖాతాలో వేసుకుంది. మరిప్పుడు ఒక్క చోట ఓడిపోతేనే గగ్గోలు పెడుతున్నారు ఎందుకు" అంటూ టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. కుప్పంలో గెలుపొందిన వైసీపీ అక్కడితో ఆగలేదు.. చాలా అత్యుత్సాహం ప్రదర్శించింది. చంద్రబాబు ఓడిపోయాడని.. కూలిపోయాడని... ప్రచారం ప్రారంభించింది. జెడ్పీ ఓట్ల లెక్కల ప్రకారం చంద్రబాబు కంటే 62వేల ఓట్లు మెజార్టీ వచ్చిందని చెప్పింది. దీనికి కుప్పం మునిసిపాలిటీమెజార్టీ అదనం.. అది కూడా కలుపుకుంటే 75వేల ఓట్లు మెజార్టీ...వైనాట్ 175 స్లోగన్‌కు అదే బీజం కూడా..! అప్పట్లో నియోజకవర్గం మొత్తం కొల్లగొట్టిన వైసీపీ ఇప్పుడు రెండు జెడ్పీటీసీ ఓటములను జీర్ణించుకోలేకపోయింది.వైసీపీ లెక్క ప్రకారం చంద్రబాబుకు అప్పటికే ఉన్న మెజార్టీని దాటుకుని 75వేలు ఓట్లు పెరిగాయంటే.. దాదాపు లక్ష ఓట్లు టర్న్ అయినట్లు. కానీ 2024 రిజల్ట్ మాత్రం వేరు. చంద్రబాబు తనకు అంతకు ముందు వచ్చిన దానికంటే.. 18వేలు పెంచుకున్నారు. మరి ఈ లక్ష ఓట్లు ఏమయ్యాయి. ఇక జగన్ తనకు ఉన్న 90వేల మెజార్టీ నుంచి 60వేలకు పడిపోయారు. దీనిని బట్టి పులివెందులలో జగన్ ప్రాభవం తగ్గినట్లు కనిపిస్తోంది. అప్పట్లో కుప్పం ఒక్కదానితోనే ఆగలేదు.. జిల్లా మొత్తంలో 65 జెడ్పీ స్థానాలుంటే.. 65 వైసీపీనే గెలిచింది.

## లచ్చన్న జీవితం ఆదర్శం

-మొదటిపేజీ తరువాయి

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. త్వరలో ఆదరణ 3.0 పథకాన్ని ప్రారంభించనున్నామని, ఈ పథకం ద్వారా గీత కార్మికులకు మోపెడ్, ద్విచక్ర వాహనాలు అందజేయబోతున్నామని తెలిపారు.గౌతు లచ్చన్న స్ఫూర్తితో బీసీల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందుకే బీసీలందరూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాలని సూచించారు.గీతకార్మికులకు తాటి చెట్లు ఎక్కడానికి అధునాతన పరికరాలు అందజేయనున్నామన్నారు. రంపచోడవరంలోని హార్టికల్చర్ పరిశోధనా కేంద్రంలో నూతన తాటి ఉత్పత్తులు తయారుచేసి, గీత కార్మికులకు ఉపాధి, ఆర్థిక వృద్ధి మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సవిత తెలిపారు. గౌతు లచ్చన్నతో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 2018లో సీఎం చంద్రబాబు తోటపల్లి ప్రాజెక్ట్‌కు గౌతు లచ్చన్న పేరు పెట్టారని గుర్తు చేశారు.రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధికి ఈ కార్యక్రమమే నిదర్శనమని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో గౌతు శిరీషపై ఎన్నో కేసులు పెట్టినా ఆమె భయపడకుండా పోరాటం చేశారని గుర్తుచేశారు. టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ..ప్రజల కోసం, సమాజం కోసం పాటుపడిన వ్యక్తులను ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు.విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ.. ఆచార్య ఎన్‌జీ రంగాను పార్లమెంటు సభ్యునిగా శ్రీకాకుళంలో నిలబెట్టి గెలిపించిన వ్యక్తి లచ్చన్న అని తెలిపారు.గౌతు లచ్చన్న మనవరాలు, శాసనసభ్యురాలు గౌతు శిరీష మాట్లాడుతూ..ప్రజా పోరాటాలు చేసిన నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.చిన్నప్పుడు తాను తాత దగ్గర పెరగడం వల్ల.. ఆయన ఆశయాలు, ఆలోచనలు తనపై ప్రభావం చూపించాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, పితాని సత్యనారాయణ, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**సర్దార్ గౌతు లచ్చన్నకు సీఎం, లోకేశ్ నివాళి**

స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఎం చంద్రబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నివాసంలో సీఎంతోపాటు, మంత్రి లోకేశ్ కూడా లచ్చన్నకు నివాళులర్పించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో లచ్చన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు లచ్చన్నకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిరంజీవులు, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## 3 రోజుల పాటు కోస్తాలో అతి భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

ఆదివారం అల్లూరి సీతారామరాజు, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, ఉత్తరాంధ్రతో పాటు కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. 19న కోస్తాంధ్ర అంతటా మోస్తరు వర్షాలు, అక్కడక్కడా భారీ వర్షాలు పడనున్నాయి. ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని ప్రఖర్ జైన్ సూచించారు. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖపట్నం, కాకినాడ, గంగవరం పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

## ఫ్రీ బస్.. సూపర్ సక్సెస్

-మొదటిపేజీ తరువాయి

ఉంటారని అంచనా! వారికి కేటాయించిన ఐదు రకాల బస్సుల్లో శనివారం సాయంత్రం నాటికి దాదాపు 12 లక్షలమంది మహిళలు ప్రయాణించారు. జిల్లాల్లో కొత్త జోష్‌ను 'స్త్రీ శక్తి' పథకం నింపింది. విశాఖ జిల్లాలో శనివారం బస్సుల్లో సగానికి పైగా మహిళలే ప్రయాణించారు. అన్నమయ్య జిల్లాలో 5 ఆర్టీసీ డిపోలలో 422 బస్సుల్లో స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న బాపట్ల జిల్లాలో శనివారం ఒక్కరోజే 4,200 జీరో టికెట్లు జారీ చేసినట్లు ఆర్టీసీ తెలిపింది. మొత్తం 212 ఆర్టీసీ సర్వీసుల్లో ఈ పథకం అమలు జరుగుతోందని పేర్కొన్నారు. శనివారం ప్రకాశం రీజియన్‌లో 90శాతం మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. విశాఖలో ఫ్రీ బస్సుల్లో కొద్దిమందిని పలకరించగా తాము వీధిలో చిన్న దుకాణం నిర్వహిస్తుంటామని, సరుకులు కొనడానికి ఇంతకు ముందు ఆటోలో హోల్‌సేల్ మార్కెట్‌కు వెళ్లేవారమని, ఇప్పుడు బస్సులో ఉచితంగా వెళుతున్నామని చెప్పారు. బ్యూటీపార్లర్ నడుపుతున్న ఒకామె మాట్లాడుతూ, తనకు అవసరమైన సరుకులు స్థానికంగా కొంటున్నానని, ఇప్పుడు ఉచిత ప్రయాణం అందుబాటులోకి రావడంతో విజయనగరం వంటి ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకుంటామని, గిట్టుబాటు అవుతుందని వివరించారు. స్త్రీశక్తి పథకం వల్ల ఖర్చులు తగ్గడంతో పాటు ఆదాయం పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని దాదాపుగా అందరు మహిళలు అభిప్రాయపడ్డారు.

**శభాష్ చంద్రన్న**

గుంటూరు నుంచి పిడుగురాళ్ళకు పుట్టింటికి వెళుతున్నామని, తమ లాంటి చిన్న కుటుంబాలకు ఫ్రీ బస్‌తో ఆర్థికంగా ఎంతోమేలు కలుగుతుందని శైలజాబాయి అనే మహిళ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటను చంద్రన్న నిలుపుకున్నారని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ కోసం పల్లె పల్లె తిరిగి బట్టలు అమ్ముకుంటానని, రోజూ బస్సుల్లో ప్రయాణం భారంగా ఉండేదని అన్నమయ్య జిల్లా పుల్లంపేటకు చెందిన సిద్దమ్మ గుర్తుచేసుకున్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆర్థిక భారం తగ్గిందని, ఇలాంటి ప్రభుత్వం ఎప్పటికీ అధికారంలో ఉండాలన్నారు. అనంతపురం రీజియన్‌లో 470 బస్సులు ఉన్నాయి. నిన్నటివరకు బస్సుల్లో మహిళలు 40 శాతం, పురుషులు 60 శాతం మంది ప్రయాణించేవారు. శనివారం ఈ నిష్పత్తిలో అనూహ్యమైన మార్పు కనిపించింది. మహిళలు, పురుషుల ఆక్యుపెన్సీ సమానమైంది. ఈ నిష్పత్తి కూడా మారి.. రాబోయే రోజుల్లో పురుషుల కంటే మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ప్రకాశం జిల్లా రీజియన్‌లో 374 బస్సులను ఫ్రీబస్ పథకం కోసం కేటాయించారు. గతంలో ఈ రీజియన్ పరిధిలో 484 బస్సులు ప్రతిరోజు 2 లక్షల కి.మీ. నడవగా, రోజు వారీగా 1.5 లక్షల మంది ప్రయాణించేవారు. అందులో 40శాతం మంది మహిళలు ఉండగా, 60శాతం మంది పురుషులు ఉండేవారు. అయితే స్త్రీశక్తి పథకం ప్రారంభంతో ఆర్టీసీ అధికారులు ఉచిత ప్రయాణానికి 316 బస్సులు కేటాయించారు. వీటిలో శనివారం అత్యధికంగా 90శాతం మంది మహిళలు ఉచితంగా ప్రయాణించడం ఇదే తొలిసారి. ప్రత్యేకించి పెళ్ళిళ్ల సీజన్, వరుస సెలవులు కావడంతో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగినట్లుగా ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

**లెక్కలేసుకుని ఊరట..**

కాకినాడ జిల్లా ఏలేశ్వరానికి చెందిన బోరా దేవి ఫ్రీబస్సులో ప్రయాణించి పిఠాపురంలోకి బంధువుల ఇంటికి వెళ్లారు. గతంలో ఒక ప్రయాణం చేయాలంటే ఎంతో ఆలోచించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ బాధ తప్పిందని దేవి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రులు, ఇతర అవసరాల నిమిత్తం వెళ్లాలంటే ఒక్కొక్కరికి కనీసం నెలకు వేయి రూపాయల వరకూ వ్యయం అయ్యేదని, ఇప్పుడు అది మిగిలినట్టేనని సంతోషంగా తెలిపారు. పైడితల్లి అనే మహిళ నిత్యం కూరగాయలను విజయనగరానికి తెచ్చి విక్రయిస్తారు. ఆమెతో పాటు కూరగాయల లగేజీ టికెట్లు ఒక వైపు రూ.120 కాగా.. రెండు వైపులా రూ.240గా అవుతుండేది.

స్వర్ణసాగరం



# అందరివాడు గౌతు లచ్చన్న....

## మొట్టమొదట బీసీ గణనకు శ్రీకరం చుట్టిన మహోన్నత వ్యక్తి

- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు , చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్
- సర్దార్ గౌతు లచ్చన్న జీవితం యువతకు స్ఫూర్తిదాయకం
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, స్వర్ణ సాగరం,ఆగస్టు 16

స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు ఉద్యమ కారకుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ఆధునిక యుగానికి స్ఫూర్తిదాయకమని, ఆ మహోన్నత వ్యక్తి అందరు వాడని.. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ కొనియాడారు.సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను శనివారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ముఖ్య అతిథిగా హాజరు కాగా చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత అతిథులుగా హాజరయ్యారు. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటానికి పుష్పాలు సమర్పించారు.అలాగే ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ బీసీ కులాలను మొట్టమొదట గణన చేసిన వ్యక్తిసర్దార్ గౌతు లచ్చన్న అన్నారు.1909 ఆగస్టు 16న అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీ, శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారనీ చిన్ననాటి నుంచే సామాజిక చైతన్యం కలిగి స్వాతంత్ర్యోద్యమంలో చురుకుగా పాల్గొనేవారని తెలియజేశారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, ఇతర ప్రధాన పోరాటాలలో కూడా భాగస్వామి మయ్యారని,.. బెర్హంపూర్, రాజమండ్రి జైళ్లలో కఠిన కారాగారవాసంతో పాటు అనేక సార్లు జైలు జీవితం అనుభవించారనీ గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా, పార్లమెంట్ సభ్యులుగా ప్రజలకు సేవలందించి ప్రజల హృదయాలలో జరగని ముద్ర వేశారని తెలిపారు. సర్దార్ గౌతు లచ్చన్న చూపిన మార్గం, చేసిన త్యాగం, సాధించిన విజయాలు ఈ రోజు కూడా సమాజానికి దిశానిర్దేశం చేస్తూనే ఉన్నాయన్నారు.చిత్తూరు నగరంలోని ఇరువారంలో వచ్చే సంవత్సరం లోపు కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మిస్తామని తెలియజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం, జమీందారీ వ్యతిరేక పోరాటం, హరిజన సేవ, మద్యపాన నిషేధం వంటి రంగాల్లో లచ్చన్న చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.

సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం శ్రమించారని గుర్తుచేశారు. సర్దార్ గౌతు లచ్చన్న చూపిన ఆత్మీయత, త్యాగం, పోరాటస్ఫూర్తిని యువత తమ జీవితాలలో ఆచరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి వరుసలో ముందు ఉండాలని తెలిపారు . ప్రజా సంక్షేమాన్ని కోరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న బలహీనవర్గాలకి అనేక సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో ప్రగతి పదంలో ముందుకు సాగుదామన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, మొదలియార్అధ్యక్షులు త్యాగరాజన్, సి ఆర్ రాజన్, బీసీ సంక్షేమ అధికారులు రుబ్బాని, బీసీ లీడర్లు, అంతకు మునుపు

సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## సర్దార్ గౌతు లచ్చన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



ఐరాల, ఆగస్ట్ 16 స్వర్ణ సాగరం

ఐరాల,స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న జన్మదిన వేడుకలు చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా జరిగింది. శనివారం కలెక్టరేట్ లోని ప్రత్యేక సమావేశ మందిరంలో జరిగిన ఈ జన్మదిన వేడుకలకు చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు సి ఆర్ రాజన్న తో కలిసి పూతలపట్టు శాసనసభ్యులు.డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్దార్ గౌతు లచ్చన్న గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. అనంతరం నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుని లచ్చన్న జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న జన్మదిన వేడుకలు అందరితో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాడిన నాయకుడు లచ్చన్న అని అన్నారు. బడుగు బలహీన వర్గాల నాయకుడిగా, కార్మిక నాయకుడిగా, రైతు నాయకుడిగా అనేక పోరాటాలు సాగించారని అలాంటి మహనీయుడి అడుగు జాడల్లో మనందరం నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,ఫజిరియ కె.విజయమ్మ...!

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 16.



మధ్యాహ్నం భోజన కార్మికులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,ఫజిరియ కె.విజయమ్మ అన్నారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి శివకవి ముకుందా మధ్యాహ్నం భోజనం జిల్లా కార్యదర్శి కె విజయమ్మ మాట్లాడారు. ప్రభుత్వాలు మారినా మధ్యాహ్న భోజన కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ప్రభుత్వం వస్తే కార్మికుల బతుకులు మారతాయని ఆశ పడ్డ మధ్యాహ్న భోజన కార్మికులకు నిరాశ వెదరవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చి వెంటనే స్కూలు విలీనం పేరుతో మధ్యాహ్నం భోజన కార్మికుల కడుపు కొడుతున్నారని అన్నారు. మధ్యాహ్నం భోజనం కార్మికులకు కనీసం వేతనం అమలు చేయడం లేదని,ఉద్యోగ భద్రత లేదన్నారు.విలీనం పేరుతో ఉద్యోగం నుంచి తొలగించిన కార్మికులను వెంటనే విధులు లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,గ్యాస్,వంట పాత్రలు ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. 10 నెలలు వేతనాన్ని 12 నెలలకు పొడిగించాలన్నారు. రాజకీయ వేధింపులను అరికట్టాలన్నారు.ఈ సమస్యలపై భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం మండల నాయకులు వెంకటగిరి రోజా,సుగుణమ్మ,కోట లక్ష్మి,చిల్లకూరు ప్రమీలమ్మ, కళ్యాణి,తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ఎమ్మెల్యే ఉగ్ర కు ఒంగోలు రిమ్స్ ఆసుపత్రి హెడ్ నర్స్ కృతజ్ఞతలు

- పదివేల రూపాయల చెక్కు విరాళం
- ఆసుపత్రి సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 16

ఒంగోలు రిమ్స్ (సర్వ జన ప్రభుత్వ వైద్యశాల)లో పనిచేస్తున్న హెడ్ నర్స్ జి. ఎస్తేర్ రాణి తన కూతురు ప్రిన్సి ప్రసవం కనిగిరి కమ్యూనిటీ వైద్యశాలలో చేయించగా, పండంటి బిడ్డ జన్మించాడు. కనిగిరి కమ్యూనిటీ వైద్యశాలలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో అభివృద్ధి చేసిన ఆధునిక వసతులు, మెరుగైన చైల్డ్ కేర్ విభాగంలో అందుతున్న నాణ్యమైన వైద్య సేవలు చూసి సంతోషించిన ఆమె, ఆసుపత్రికి 10,000 రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు.హెడ్ నర్స్ జి ఎస్తేర్ రాణి గతంలో కనిగిరి కమ్యూనిటీ వైద్యశాలలో నర్స్ గా పని చేశానని గుర్తు చేశారు. చైల్డ్ కేర్ విభాగం లో అధునాతనమైన పరికరాలతో నాణ్యమైన సేవలు అందించడంపై కృషిచేసిన ఎమ్మెల్యే ఉగ్ర కు కృతజ్ఞతలు తెలిపారు.శనివారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్రకు చెక్కును అందజేసిన ఎస్తేర్ రాణి, తన కూతురు సురక్షితంగా ప్రసవం జరగడంతో పాటు ఆసుపత్రి సిబ్బంది చూపిన శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ – "కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగైన వసతులు, నాణ్యమైన వైద్య సేవలు అందేలా కృషి చేసు



న్నాం. ప్రసవాలు ఇక్కడే పెరగాలి. వైద్య సిబ్బంది మరింత సమర్థవంతంగా పనిచేయాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చన్నా కోమలిదేవి, బుల్లా బాలబాబు, ఖాజా రహిమాన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ సుబ్బయ్య,డాక్టర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ సునీత ఇతర వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

## ఎంపీ దగుమళ్ళ ప్రసాద్ రావు ని కలిసిన మోతుకూరి సోమశేఖర్ నాయుడు



ఐరాల , ఆగస్ట్ 16 స్వర్ణ సాగరం

ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ని కలిసిన మోతుకూరి సోమశేఖర్ నాయుడు, ఐరాల చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగు మళ్ళ ప్రసాద్ రావు నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ భారీ నిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు, ఎంపీని దుశ్యాలవతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మునీశ్వర్ రెడ్డి గుర్రప్ప నాయుడు మైనారిటీ నాయకులు జలీల్ భాష యువ నాయకుడు రాజేష్ నాయుడు తదితరులు ఉన్నారు.

## ఎస్సార్ పురం మార్కెట్ కమిటీ డైరెక్టర్గా శోభన్ బాబు

కార్వేటినగరం: (శ్రీరంగరాజపురం) :స్వర్ణ సాగరం ( ఆగస్టు 16)



ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ డైరెక్టర్గా శోభన్ బాబు నియమితులయ్యారు. మండలం జనసేన పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం లో భాగంగా జనసేనకు మార్కెట్ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన ందుకు సీఎం చంద్రబాబు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్, ఏపీ రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ ,నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పొన్న యుగంధర్ లకు, నియోజకవర్గ జనసేన సైనికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రైతుల పట్ల, రైతు సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం ద్వారా చేదోడుగా నిలుస్తామని తెలిపారు.ప్రజా సేవకు అంకితం చేస్తూ రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో కృషి చేస్తానని మాటిస్తున్నాను.

## అడవులు సంరక్షనే ధ్యేయంగా సిబ్బంది పని చేయండి..?

-"వెదురారణ్యం పార్కు"ను ప్రారంభించిన ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు , ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



చిత్తూరు( శ్రీరంగరాజపురం): స్వర్ణసాగరం: (ఆగస్టు 16)

అడవులు సంరక్షనే ధ్యేయంగా సిబ్బంది పని చేయాలని ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు తెలిపారు.ఈ సందర్భంగా శనివారంచిత్తూరు, వేలూరు రోడ్డు, కలెక్టరేట్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన "వెదురారణ్యం పార్కు" ను ప్రారంభించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , మాజీ ఎమ్మెల్సీ దొరబాబు , మాజీ ఎమ్మెల్యే ఏ.ఎస్. మనోహర్ ,చుడా ఛైర్పర్సన్ శ్రీమతి కఠారి హేమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగానూతనంగా తీర్చిదిద్దిన వెదురారణ్యం పార్కు" పరిసరాలను ఎంపీ ఎమ్మెల్యేలు తదితర ప్రజాప్రతిని పాల్గొని పరిశీలిం చారు.వెదురారణ్యం పార్కు"లో పచ్చదనాన్ని పెంపొందించడం కోసం మొక్కలు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ లు చేతులు మీదుగా మొక్కలు నాటారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఆగస్టు 16:-



చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం లో మనిషి ఎలా జీవించాలో తెలిపే శ్రీ భగవద్గీతను మనకు మనకు తెలిపిన శ్రీకృష్ణ పరమాత్ముని జన్మాష్టమి రోజైనా శ్రీ విశ్వవసు నామ సంవత్సరం శ్రావణ కృష్ణపక్ష అష్టమి, శనివారం మండల కేంద్రమైన బైరెడ్డిపల్లి లో భక్తులు పురోహితులు మురళీధర్ ఆచార్యులు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి పండుగను జరుపుకున్నారు. భక్తులు తమ గృహాలలో మంటపాలను ఏర్పాటు చేసి, అందులో శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహాలను ప్రతిష్టించుకుని, ప్రాణ ప్రతిష్ట చేసి, వివిధ రకాల సుగంధ పుష్పాలతో అలంకరించి, 101 రకాల పిండి వంటలు ,భక్షాలు, తాంబూలాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ పరమాత్మ, కుచేల కథలు విని కృష్ణ పరమాత్ముని సేవించారు.

# స్వామివారి నిత్య అన్నదానముకు నిత్యవసర వస్తువులు విరాళం



కాణిపాకం, ఆగస్టు 16 స్వర్ణ సాగరం

స్వామివారి నిత్య అన్నదానమునకు నిత్యవసర వస్తువులు విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదానానికి బియ్యం పప్పు నూనె కూరగాయలు విరాళం బియ్యం 5 టన్నులు (200 బస్తాలు) సుమారు వీటి విలువ 2,50,000 రూపాయలు, దాత అంజి రెడ్డి , వారి బృందం తవణంపల్లి మండలం మైనగుండ్లపల్లి వారు, దేవస్థానం పడితరం స్టోర్ అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరిండెంట్ కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 16

సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు.వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న 46 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి రూ. 67,65,252,రూపాయల చెక్కులను శనివారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ లో అందజేశారు.ప్రభుత్వం చేసిన మేలును గుర్తుంచుకోవాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.

# "పున్నూరు శ్రీకృష్ణ మందిరంలో పూజలు నిర్వహించిన ఏపీ 'పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి"



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఆగస్టు 16

శ్రీ కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకొనిశనివారం మండలంలోని తన స్వగ్రామంపున్నూరులోశ్రీ రుక్మిణి సత్యభామసమేతశ్రీకృష్ణ మందిరంలో ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం పశుసంపదతో సుఖ సంతోషాలతో ఉండాలని కృష్ణ పరమాత్మను వేడుకున్నట్లు తెలిపారు

# దేశభక్తి గీతాలతో చైతన్యపరిచిన ధ్రువ కుమార్.



నెల్లూరు స్వర్ణ సాగరం ఆగస్టు 16

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నెల్లూరు దర్గా మెట్ట సెయింట్ జోసెఫ్ స్కూల్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మొదటి తరగతి చదువుతున్న ధ్రవకుమార్ రాజు జాతీయ గీతాలతో చిన్నారుల్లో చైతన్యం కలిగించాడు. గత రెండు సంవత్సరాల నుంచి కూడా దేశభక్తి గీతాలు.. దైవానికి సంబంధించిన పాటలు పాడుతూ నాదని పలువురు ప్రశంసించారు జిల్లా అధికారులతో ఎన్నో అవార్డులు అందుకున్న ధ్రువ కుమార్ రాజ్ మరిన్ని ప్రశంసలు అందుకోవాలని ప్రిన్సిపాల్ సిస్టర్ లూవిజ అభినందించారు

# సిపిఎం ఆధ్వర్యంలో నరుకూరు సెంటర్ ఛలో కరేడు పోస్టర్ ఆవిష్కరణ



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 16

నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 18.08.2025వ తేదీ సోమవారం ఛలో కరేడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తోటపల్లి గూడూరు మండలం నరకూరు సెంటర్లో పోస్టర్ ఆవిష్కరించి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా తోటపల్లి గూడూరు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మండల కమిటీ సభ్యులు మారు బోయిన రాజా, మోచర్ల రాధయ్య మాట్లాడుతూ ఇండో సోలార్ పరిశ్రమ కోసం ప్రభుత్వం చేపట్టిన బలవంతపు భూసేకరణను వ్యతిరేకించాలని ,కరేడు గ్రామ ప్రజల గ్రామసభ ఏకగ్రీవ తీర్మానాన్ని అమలుపరచాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివ, సుబ్బయ్య, యాసిన్,సునీల్, నారాయణ, భార్గవ్, ఆకుల సునీల్, గిరి, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం చేపట్టే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులందరి ని ఆహ్వానించడం జరుగుతుంది

## జడ్పీ చైర్మన్ శ్రీనివాసుల





చిత్తూరు, స్వర్ణ సాగరం, ఆగస్టు 16

జిల్లాలో ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో కచ్చితంగాస్థానికప్రజాప్రతినిధులందరికి ఆహ్వానం పంపి విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుంది, అనిజడ్పీ చైర్మన్ జి. శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పీ సిఈఓ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, జడ్పీ సీఈఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారుఈ సర్వ సమావేశానికి... సత్యవేడు, ఎమ్మెల్యే ఆదిమూలం పూతలపట్టు ఎం ఎల్ ఈ లు, మురళీమోహన్ , ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం చిత్తూరు, పలమనేరు, పూతలపట్టు, పుంగనూరు, పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లె, చంద్రగిరి, నగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు మరియు తిరుపతి ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు,రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లు మరియు జిల్లాస్థాయి చైర్మన్లు,జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసేవకే అంకితమైందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి స్థానిక సమస్యను తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని జడ్పీ చైర్మన్ తెలిపారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ మండల జిల్లా స్థాయిలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను జిల్లా యంత్రాంగం పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు బాధ్యతగా తీసుకొని పరిష్కారం చూపాలన్నారు. జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి చిత్తూరు జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలని కోరారు. ప్రోటోకాల్ విషయం పాటించలేదని సత్యవేడు ఎమ్మెల్యే, జడ్పిటిసి మెంబర్లు కోరగా, జడ్పీ చైర్మన్ స్పందిస్తూ త్వరలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు స్థానికప్రజాప్రతినిధులందరికీ ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ఆహ్వానం పంపే విధంగాచర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. యూరియా గురించి జడ్పిటిసి సభ్యులు అడగగా వ్యవసాయ శాఖ జీడి మురళీకృష్ణ మాట్లాడుతూ ఖరీఫ్ లో ఇంతవరకు 8472 మెట్రిక్ టన్నులు అన్ని రకాల ఎరువులను రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సరఫరా చేయడం జరిగినది ప్రస్తుతం 7156 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మోడల్ స్కూల్స్ పనితీరుపై గుడి పాల ఎంపీపీ అడగగా డీఈవో మాట్లాడుతూ జిల్లాల మొత్తం 498 మోడల్ ప్రైమరీ స్కూల్స్ కలవు కుప్పం నియోజకవర్గంలో 35 మోడల్ ప్రైమరీ పాఠశాలలకు మెరుగైన సౌకర్యాలు కోసం ప్రత్యేకంగా 10 కోట్లు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు . ప్రైమరీ పాఠశాలలకు ఒక కిలోమీటర్. అప్పర్ ప్రైమరీ పాఠశాలకు మూడు కిలోమీటర్లు. హై స్కూల్ పాఠశాలలకు 5కిలో మీటర్ల పరిధి లోపల పిల్లలకు రవాణా భత్యం పొందేందుకు అర్హులైన వారికి నెలకి 600 రూపాయలు చొప్పున పది నెలలకు గాను ఒక్కొక్క విద్యార్థికి 6000 రూపాయలు ఇవ్వబడుతుంది తెలియజేశారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఉన్న ఎం ఆర్ ఐ, సిటి స్కాన్ వసతులను వినియోగించి అత్యవసర పరిస్థితులలో క్షతగాత్రులకు సకాలంలో వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోప్రసవసమయంలో చిన్న చిన్న కారణాల రీత్యా గర్భవతులనుప్రైవేట్ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారని, సాధ్యమైనంత వరకు ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని తెలిపారు.

108, 104 కేసులను సమీప నెట్వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేయాలని,తద్వారాప్రాణాలనురక్షించవచ్చని, అలాగే తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ వాహనాన్ని అమలు చేసి ఆసుపత్రి ప్రసవాలను పెంచాలని అభ్యర్థించారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల నుంచి వచ్చిన జిల్లా వైద్య శాఖ అధికారులు మాట్లాడుతూ మూడు జిల్లాలలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాల సంఖ్య 65 ఉన్నాయని సుమారు 4000 మంది లబ్ధి పొందారని 1.4.25 నుండి 31.7.25 వివరించారు.ప్రభుత్వాసుపత్రులలో కాన్పు అయ్యి ఉన్న వారి సంఖ్య 15500 ఉన్నదని వివరించారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ త్రాగునీరుకు, ఎస్సీ ఎస్టీ గ్రామీణ ప్రాంతాలలో, త్రాగునీటి సౌకర్యం కొరకు త్వరితగతిన పరిష్కారం చూపాలని విద్యుత్ శాఖ అధికారులను తెలిపారు. మూడు జిల్లాలలో 2,42,604 మంది షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు వినియోగదారులు దారులు కలరు ప్రస్తుతం 200 యూనిట్లు సబ్సిడీ అందజేయుచున్నామని జిల్లా అధికారులు వివరించారు. పెద్ద మండ్యం మండలంలో వ్యవసాయ పంపు సీట్లకు 300 దరఖాస్తులు వచ్చేయని వాటిని రెండు నెలల లోపల పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు, గృహ నిర్మాణ, పంచాయతీరాజ్ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, శ్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం వివిధ శాఖలకు సంబంధించిన సమావేశంలో చర్చించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఆర్థికంగా చేయూతనిచ్చిన కూటమి ప్రభుత్వం





పూతలపట్టు ,ఆగస్టు 16 స్వర్ణ సాగరం

పూతలపట్టు, కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో అత్యంత పేదరికంలో ఉన్న గిరిజనులకు ఆర్థికంగా చేయూతనిచ్చి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా మంగళవాలను సంకల్పంతో చిత్తూరు పార్లమెంట్ ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వెంటనే తుంబ గ్రామపంచాయతీ యానాదుల సమస్యలు పరిష్కరించాలని ప్రత్యేక లేఖ ద్వారా ఆదేశాలు జారీ చేయడంతో 30 సంవత్సరాలుగా తుంబ గ్రామపంచాయతీ లోని యానాదు ల కు అటవీ శాఖ అధికారులకు ఉన్న సమస్యలైనటు వంటి రిజర్వరుడు ఫారెస్ట్ లో ఉన్న సుమారు 45 ఎకరాల విస్తీర్ణం గల తుంబ కొత్త చెరువులో చేపలు పట్టుకుని జీవనం సాగించుకొనుటకు, జిల్లా కలెక్టర్ షెడ్యూల్ తెగలు మరియు సాంప్రదాయ అటవీ నివాసితుల ( అటవీ హక్కుల గుర్తింపు )చట్టం 2006 మరియు నిబంధనలు 2007 ను అనుసరించి జారీచేసిన చేపల పల సాయం హక్కు పత్రాలను ఈరోజు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు , పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ కలికిరి మురళీమోహన్ గార్ల చేతుల మీదుగా 50 మంది యానాది కుటుంబాల వారికి చేపల పల సాయం హక్కు కల్పిస్తూ జారీ చేసిన హక్కు పత్రాలను అందించడం జరిగినది. ఈ సందర్భంగా చేపల పల సాయం అక్కుపత్రాలను అందుకున్న తుంబ గ్రామ యానాది సామాజిక వర్గం వారు (గిరిజనులు) సంతోషం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కి, పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ కి, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ కి, బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షులు ఎన్ పీ ధరణి ప్రసాద్ కి ,తుంబ గ్రామ సర్పంచ్ ఉషశ్రీ కి, తుంబ కొత్తచెరువు నీటి సంగం చైర్మన్ మురళీమోహన్ కి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మూర్తి, తదితరులకు, జిల్లా యానాదుల సంఘం నాయకులు మరియు తుంబ ( పాళ్యం )గ్రామ ఉపసర్పంచ్ , ఎఫ్ ఆర్ సి చైర్మన్ చిరంజీవి, తుంబ గ్రామ యానాదులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# నాయుడుపేటలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



## పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం...

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు16.

నాయుడుపేట పట్టణంలోని రాజగోపాలపురం లోని శ్రీరామ మందిరంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయనకు యాదవ సంఘం నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం వేద పండితులు శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ను ఆశీర్వదించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,ఎస్ జె జువెలరీస్ అధినేత పోట్లపూడి రాజేష్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,యాదవ సంఘం నాయకులు భారతాల సాయిరామ్ కిషోర్,అత్తికాయల సుబ్రహ్మణ్యం, యాదపల్లి జనార్ధన్,అక్కుపల్లి చరణ్,సురేంద్ర,తెలుగుదేశం పార్టీ నాయకులు అవధానం సుధీర్, బిరదవాడ నారాయణ,మల్లాం రవికుమార్,వినుకొండ ధనుంజయ,మునీంద్ర,సురేంద్ర పలువురు యాదవ సోదరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న టీబీ సూపర్వైజర్ సుమ శ్రీ




రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 16

రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో టీబీ విభాగంలో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న సుమ శ్రీ కి జిల్లా స్థాయి ఉత్తమ సేవ అవార్డును జిల్లా వైద్య అధికారి చేతులమీదుగా బహుకరించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవ అందించినందుకు తిరుపతిలో శుక్రవారం జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో సుమ శ్రీ కి అవార్డును అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తమ సేవా అవార్డు రావడం ఆనందంగా ఉందని అన్నారు. వైద్యాధికారి, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తానని అన్నారు.

# సర్వ మతాలకు నిలయం గాంధీజీ దేవాలయం.

## కాకి పిచ్చుక స్కూల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ వివరణ.





**కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 16**

కనిగిరి ఐడియల్ కంప్యూటర్ లోని కాకి పిచ్చుక పాఠశాల నందు శనివారం గాంధీజీ దేవాలయం గొప్పతనం గురించి డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. అన్ని మతాలకు నిలయం గాంధీజీ దేవాలయం అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాలో చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో ఈ దేవాలయాన్ని నిర్మించారని తెలిపారు. ఈ ఆలయాన్ని రెండంతస్తులలో నిర్మించారని క్రింద అంతస్తు నందు ధ్యాన మందిరాన్ని పైన అంతస్తు నందు గర్భగుడిని కట్టారని వివరించారు. 30 ప్రముఖ పుణ్యక్షేత్రాలు నుంచి తెప్పించిన మట్టిని ఒక గాజు పెట్టెలో ఉంచి గర్భగుడి చుట్టూ అమర్చినారని అన్నారు. ఈ ఆలయం ముందు భాగంలో ఒక పెద్ద ధ్వజ స్తంభాన్ని ఏర్పాటు చేశారని, గుడికి ఒకవైపు నవగ్రహాలు మరొకవైపు పంచభూతాల విగ్రహాలను ప్రతిష్ఠించారని తెలిపారు. ఈ ఆలయం నందు గల విగ్రహం క్రింద భాగంలో స్వస్తిక్ గుర్తు,అర్ధ చంద్రుడు నక్షత్రం గుర్తు, సిలువ గుర్తులు ఉ ంటాయని తెలిపారు. ఇక్కడ గాంధీజీ రాసిన పుస్తకాలతో పాటు భగవద్గీత, ఖురాన్, బైబిల్ గ్రంథాలను కూడా అందుబాటులో సందర్శకుల కోసం ఉంచారన్నారు. ఈ ఆలయ గర్భగుడి ఎదురుగా అశోకుని ధర్మ చక్రాన్ని ఏర్పాటు చేశారని, ఈ ఆలయాన్ని సందర్శించే విద్యార్థులు భక్తులు ఈ అశోక చక్రం నందు నుంచి చూస్తే గర్భగుడిలో గల గాంధీజీ విగ్రహం కనబడుతుందని వివరించినారు. ఈ ఆలయం నందు జైన మతానికి సంబంధించిన ఒక



పెద్ద గంటను కూడా ఏర్పాటు చేశారని ఆ గంటను మోగిస్తే భక్తులకు తెలియని ఒక ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతుందని చిన్నారులకు వివరించారు. ఆలయ ప్రాంగణంలో గల మర్రిచెట్టుకు ఎరుపు రంగు రిబ్బన్లు కడితే భక్తుల కోరికలు గాంధీజీ తీరుస్తారని అక్కడి ప్రజల నమ్మకం అని తెలిపారు. ఈ ఆలయాన్ని మహాత్మా గాంధీ చారిటబుల్ ట్రస్ట్ నిర్మించిందని ట్రస్ట్ సభ్యుడు శ్రీపాల్ రెడ్డి మరియు భూపాల్ రెడ్డి ఈ ఆలయాన్ని కట్టించారని తెలిపారు. ఈ ఆలయం సమాజంలో శాంతి సత్యం మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు గాంధీజీ సిద్ధాంతాలైన సత్యమేవ జయతే, అహింసో పరమో ధర్మ, రక్తపాత రహిత విప్లవం, శాంతి, చెడు చూడకు, చెడు మాట్లాడకు,చెడు వినకు సూక్తులను తెలియజేసి అందులో గల అర్థాన్ని చిన్నారులకు బోధించినారు. అనంతరం చిన్నారులు సాంప్రదాయ ఆటలైన రాముడు సీత, స్టార్ ఆట, జారుడు బండ, దాగుడుమూతలు, ఏడు పెంకులాటలను ఆడినారు. తరువాత ఏమిస్తావు అనే తమాషాపద్యాన్ని నేర్చుకొని చిన్నారులు ప్రాక్టికల్ గా ప్రదర్శించి నృత్యాలు చేసినారు

# శ్రీ వేణుగోపాల కృష్ణ ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**చిత్తూరు, స్వర్ణ సాగరం, ఆగస్టు 16**

చిత్తూరు నగరం లోని స్థానిక శ్రీనగర్ కాలనీ గిరింపేట నందు గల శ్రీ వేణుగోపాల కృష్ణ దేవస్థానము లో శనివారం 29 వ వార్షిక కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త వరదరాజుల యాదవ్, మధు గోకుల్ యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కృష్ణాష్టమి పండుగ సందర్భంగా స్వామి వారికి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా గోపూజ అభిషేకం, అర్చన కళ్యాణోత్సవం అన్నదానం, ఉట్టి, పుష్ప పల్లకి సేవ ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎన్ వెంకటేశు లు, కే ప్రభాకర్, ఏం రాజేంద్ర బాబు, ఎం కోదండ మందడి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డా " సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ఆధునిక యుగానికి స్ఫూర్తిదాయకం

## పూతలపట్టు శాసన సభ్యులు కలికిరి మురళీ మోహన్





**చిత్తూరు,స్వర్ణ సాగరం, ఆగస్టు 16**

స్వాతంత్ర్య సమర యోధుడు డా " సర్దార్ గౌతు లచ్చన్న 116 వ జయంతోత్సవం ప్రభుత్వ అధికారికంగా చిత్తూరు కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ సుమిత్ర కుమార్ అధ్యక్షతన సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటానికి జయంతోత్సవం జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసి పూజలు నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరిగింది. ఈకార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దుగ్గుమళ్ల ప్రసాద్ , చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ , పూతలపట్టు శాసన సభ్యులు కలికిరి మురళీ మోహన్ మాజీ యం.యల్.సి. దొరబాబు , జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి.ఆర్.రాజన్ ,చుడ చైర్మన్ కటారి హేమలత , చిత్తూరు నగర మేయర్ ఆముద, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్ , పాల్గొని గౌతు లచ్చన్న చిత్రం పటానికి నివాళులు అర్పించారు. చిత్తూరు యం.యల్.ఎ గురజాల జగన్ మోహన్ గౌడ్ సంఘం నేతలు అభ్యర్థనమేరకు గౌతు లచ్చన్న విగ్రహం చిత్తూరు నగరంలో ఏర్పాటు కు,గౌడ్ కమ్యూనిటీ భవనము, గౌడ్ హాస్టల్ ఏర్పాటు కు స్థలం మంజూరు చేయిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం అధ్యక్షులు మద్దిలేటి క్రిష్ణమూర్తి గౌడ్, చిత్తూరు జిల్లా టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజ గౌడ్, చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం ప్రధాన కార్యదర్శి తుమ్మల గోపి గౌడ్, చిత్తూరు నగర ఈడిగ గౌడ్ సంఘం అధ్యక్షులు అపరాల వినోద్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బుసా జనార్ధన్ గౌడ్, యాలపల్లి ధీనదయాళగౌడ్, గీత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నీరజాక్షులు గౌడ్, కొత్తపల్లి రెడ్డెప్ప గౌడ్, తారక్ గౌడ్, దొరబాబు గౌడ్, మండల గౌడ్ సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు గౌడ్ సంఘీయులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆడికృత్తిక మహోత్సవాలు



**రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 16**

రేణిగుంట మండలంలోని గాజులమండ్యం లో వెలసిన శ్రీ బాల సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో శనివారం ఆడికృత్తిక మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు జరిగే మహోత్సవాలలో భాగంగా 14 వ తేదీ గురువారం ధ్వజారోహణ తో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఉత్సవాల్లో చివరి రోజు ఆడికృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి మూలవిరాట్ కు తెల్లవారుజామున అర్చకులు సుగంధ ద్రవ్యాలు, పంచామృత అభిషేకాలు నిర్వహించి స్వామివారిని శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి ఉ ంజుల సేవ నిర్వహించి, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు బాణాసంచా పేలుళ్ల మధ్య స్వామివారిని గ్రామంలో ఊరేగించారు. ఇంటింట భక్తులు కాయ కర్పూరం సమర్పించి స్వామివారిని కొలిచారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ ఎంతో ప్రాచీణ్యం కలిగిన స్వామి వారిని భక్తితో దర్శించి కోరితే మండలం రోజుల్లోనే వారి కోరిక నెరవేరుతుందనేది భక్తుల ప్రగాఢ నమ్మకమని అన్నారు. గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామం నుంచి కూడా స్వామివారి దర్శనానికి భక్తులు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి మంగళవారం స్వామివారికి అభిషేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వామివారికి మహోత్సవాలకు నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ నేత అట్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు.

## ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కుమార్....



**స్వర్ణ సాగరం(నాయుడుపేట) ఆగస్టు 16.**

జనసేన పార్టీ నేత అట్ల కృష్ణారావు జన్మదిన వేడుకలు శనివారం నాయుడుపేట పట్టణంలోని మేరీ అనాథ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అట్ల కృష్ణారావు మేరీ అనాథ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నిత్యవసర వస్తువులు,దుస్తులు తోపాటు 5000 రూపాయల నగదును ఆశ్రమ నిర్వాహకులు సునీత బెన్నీకి అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్,నాయుడుపేట ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అట్ల కృష్ణారావుకు శాలవాకప్పి, సన్మానించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ నేత అట్ల కృష్ణారావు తన జన్మదిన వేడుకలు అనాథ వృద్ధాశ్రమంలో నిర్వహించడం, వృద్ధులకు చేయూతనందిస్తూ నిత్యవసర వస్తువులు,దుస్తులు, 5000 రూపాయలు నగదు అందజేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు సునీత బెన్నీ జనసేన పార్టీ నేతలు ఉయ్యాల ప్రవీణ్ అట్ల కృష్ణారావు లకు శాలవాలు కప్పి,సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు గిండి సతీష్,బాలుశెట్టి శేఖర్,శీను,కళ్యాణ్ పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణ అష్టమి వేడుకలు





**కాణిపాకం, ఆగస్టు 16 స్వర్ణ సాగరం**

వైభవంగా శ్రీకృష్ణ అష్టమి వేడుకలు. శ్రీ స్వామివారి దేవస్థానం గోశాల నందు శనివారం శ్రీకృష్ణ అష్టమి (గోకులష్టమి) సందర్భంగా ప్రధాన దేవాలయం నుండి పూజ సామగ్రితో మంగళ వాయిద్యాలు చెక్కభజనల నడుమ గోశాలకు చేరుకుని గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్టికొట్టే కార్యక్రమని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఏఈఓ లు ధనంజయ, ఎస్వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, ఉభయదారులు కాణిపాకం చెందిన రాజేంద్ర యాదవ్, ధనుంజయ యాదవ్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఫలితాలో ప్రతిభ చాటినా మధుకు కళాత్తురు యువత ఘనసాత్కారం



**స్వర్ణ సాగరం కె వి బి పురం:**

శుక్రవారం విడుదలైన ఏపీ కానిస్టేబుల్ ఫలితాలలో కళాత్తురు గ్రామానికి చెందిన జి ప్రభాకర్, కుమారి కుమారుడు జి మధు ప్రతిభ చాటారు. ప్రతిభ చాటిన మధును కేవిబీపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ మరియు సత్యవేడు నియోజకవర్గ యస్సి సెల్ అధ్యక్షుడు వి సాదు, యస్ యల్ పురం ఆయుకట్టు ప్రెసిడెంట్ వెంకటరెడ్డి,విమల,స్టాలిన్,దీపక్,అఖిల్,మని,వెంకటయ్య, శ్రీను కళాత్తురు యువత ఘనంగా సత్కరించారు. అందరూ దీవించి,ఆశీస్సులతో ఊరి రాష్ట్రానికి మంచి సేవలు అందించి ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్పూర్తిగా అభినందనలు తెలిపారు.

# విగ్రహాల ఏర్పాటు పోలీసుల అనుమతి తప్పనిసరి.

**నిషేధాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు.**

**వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి**

**డీఎస్పీ చెంచుబాబు**

**నిర్వాహకులు నిబంధనలు పాటించాలి -సీఐ ఎం బాబీ**

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 16.



తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలో వినాయక చవితి పండగను ప్రశాంతంగా నిర్వహించుకుని, నిమర్జనం కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో ముగించాలని డీఎస్పీ చెంచుబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక నాయుడుపేట డీఎస్పీ కార్యాలయంలో వినాయక మండప నిర్వాహకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన డీఎస్పీ చెంచుబాబు మాట్లాడుతూ

ఇలా ముందస్తు చర్యలు తీసుకోవాలి:వినాయక చవితి మండపాలు, పందిళ్లు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కూడిన కమిటీగా ఏర్పడి వారి వివరాలను సంబంధిత పోలీసు స్టేషన్లో తెలియజేయాలి. వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్న స్థలానికి చెందిన యజమాని లేదా సంబంధిత విభాగపు అధికారుల అనుమతి తీసుకోవడం తప్పనిసరి. అగ్నిమాపక శాఖ, విద్యుత్ అధికారుల అనుమతి తీసుకోవాలి. నిబంధనల ప్రకారం పందిళ్లు, మండపాల వద్ద ఇసుక లేదా మంచినీళ్లను ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ తీగలు, ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో తగిన జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లాంటి ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన వైరింగ్ చేయించాలి. గణేష్ విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం, నిమజ్జనానికి ఉపయోగించే వాహనానికి సంబంధించిన వివరాలను విధిగా తెలియజేయాలి. ఏమైనా మార్పులుంటే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. రాత్రివేళ మండపాల వద్ద నిర్వాహక కమిటీ సభ్యులు, ప్రతినిధులు కాపలా ఉండాలి. రాత్రి వేళల్లో మండపాల వద్ద విలువైన వస్తువులను ఉంచరాదు. మండపాలు, పందిళ్ల వద్ద శబ్దకాలుష్య క్రమబద్ధీకరణ, నియంత్రణ నిబంధనలు-2000 ప్రకారం స్పీకర్లను ఉపయోగించాలి. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను ఉపయోగించాలి. రోడ్లపైన విగ్రహాలను పెట్టరాదు. రోడ్లపై ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం కలిగించేలా ఫ్లెక్సీలు, బ్యానర్లను ఏర్పాటు చేయరాదు. ఊరేగింపు సమయంలో పోలీసుల అనుమతి లేకుండా వేషధారణలు, అధిక శబ్దం వచ్చే వాయిద్యాలకు అనుమతి లేదు. నిమజ్జనానికి ఉపయోగించే వాహనం మంచి కండీషన్లో ఉండేలా జాగ్రత్త పడాలి. అలాగే లైసెన్స్, అనుభవం కలిగిన డ్రైవర్లను నియమించాలి. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉంటే వెంటనే పోలీసు అధికారులకు తెలియజేయాలి. డయల్ 112కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు..



# శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో ఆడికృత్తిక ఉత్సవములు



నాగలాపురం -స్వర్ణ సాగరం ఆగస్టు 16:

నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో ఆడికృత్తిక సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి ఉదయం పంచామృతములతో మహాభిషేకం చేసి ధూపదీప నైవేద్యముల సమర్పించారు. సాయంత్రం ప్రదోష మండపం నందు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి ఉత్సవమూర్తులకు వివిధ పుష్పాలతో అలంకరణ చేసి ఆలయ ప్రాకారోత్సవ కార్యక్రమం అనంతరం సురుటుపల్లి పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయదారులుగా ఊత్తుకోటకు చెందిన శ్రీ కాళికాంబల్ స్వీట్స్ %ఌ% బేకరీ యజమానులు శ్రీ కాణిముత్తు రేవతి %ఌ% నాగరాజుప్రియ ఉభయదారులుగా వ్యవహరించారు. వారికి ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదములు అందించారు.

# 82 మామిడి చెట్లు నరికివేత



బంగారుపాళ్యం.స్వర్ణ సాగరం.ఆగస్టు 16

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని చికూరుపల్లి గ్రామానికి చెందిన సి జయకుమార్ కు తంబుగానపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 204 లో 2.84 సెంట్లు భూమి కలదని తమ మామిడి తోపులో గల 82 మామిడి మొక్కలను గురువారం గుర్తు తెలియని వ్యక్తులు మామిడి చెట్లను నరికివేసారని గతంలో 2023 సంవత్సరంలో అదే పొలంలో మామిడి చెట్లు ను గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారని గతంలో బంగారు పాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడమైనదని మరల 14-8-2025 వ తేదీన 82 మామిడి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేశారని బంగారుపాలెం పోలీస్ స్టేషన్ నందు సి జయకుమార్ ఫిర్యాదు చేశారు

# శ్రీ శక్తి పథకాన్ని ఆరంభించిన మండల టీడీపీ నాయకులు



రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 16

రేణిగుంట మండలం దిగువ మల్లవరం జాతీయ రహదారిపై కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే శ్రీ శక్తి పథకాన్ని శనివారం టీడీపీ నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా బస్సు కండక్టర్ను సాలువాతో ఘనంగా సన్మానించారు. శ్రీ శక్తి పథకం ద్వారా ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉద్యోగం చేసే మహిళలకు దేవాలయాలు సందర్శించే మహిళా భక్తులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## తప్పిపోయిన బాలుడును 2 గంటలలో వ్యవధిలోనే గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రకాశం జిల్లా పోలీసులు




కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్ట్ 16

వెలిగండ్ల మండలంమరపగుంట్ల గ్రామఎస్సీ కాలానికి చెందిన చంద్రపాటి ఇస్మాయిల్ కుమారుడుచంద్రపాటి రామ్ ని తల్లి తండ్రులు మందలించగా, రామ్ కుమార్ భయపడి ఇంటి నుండి వెళ్ళిపోయినాడని, ఎంత వెతికినా కనిపించలేదని శనివారం 100 కి ఫిర్యాదు చేయడమైనది. సదరు ఫిర్యాదు మేరకు వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని, ఉన్నతాధికారులకు తెలియపరిచి కనిగిరి DSP సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచనల మేరకు, పామూరు సీఐ భీమా నాయక్ ఆద్వర్యంలో, వెలిగండ్ల ఎస్సై మరియు సిబ్బంది హుటాహుటిన మరపగుంట్ల గ్రామానికి చేరుకుని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్ కెమెరాలను ఉపయోగించి చెట్ల చాటున దాగుకొని ఉన్న బాలుడిని గుర్తించి సురక్షితంగా రామ్ కుమార్ ని వారి తల్లితండ్రులకు అప్పగించడమైనది. బాలుడి ఆచూకీ కనుగొనుటలో త్వరితగతిన స్పందించి సురక్షితంగా రక్షించిన తల్లిదండ్రులు జిల్లా ఎస్పీ గారికి మరియు పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బాలుడిని గుర్తించుటలో అత్యంత ప్రతిభ కనపరచిన కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ , పామూరు సీఐ భీమా నాయక్ ,వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని మరియు వారి సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ గారికి ప్రత్యేకంగా అభినందించారు.

# శ్రీ కృష్ణాష్టమి-సంతానం లేని దంపతులకు జన్మాష్టమి

శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: (ఆగస్టు 16)

శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రత్యేకంగా సంతానం లేని దంపతులకు చాలా విశిష్టమైనది. శనివారం మండలంలోని వాడవాడల శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రతి ఆలయంలో నూతన శోభనం సంతరించుకుంది. ఈ సందర్భంగా కృష్ణాష్టమి రోజు శ్రీకృష్ణుని బాల రూపాన్ని పూజించడం ద్వారా కష్ట నష్టాలు, దుఃఖం ,దోషం, దారిద్ర్యం తిరిగిపోతాయని ప్రగాఢ విశ్వాసం భక్తుల్లో ఉంది. సంతానం లేని వారు ఈ జన్మాష్టమి రోజు ఉపవాసం ఉండి బాలగోపాలుడు పూజించాలని చెబుతుంటారు. అలా చేయడంవల్ల కృష్ణుడి దయతో సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. ఈ రోజున భక్త జనం భజనలు, కీర్తనలు చేస్తూ శ్రీకృష్ణుని పూజించి, ఆరాధించారు. కార్యక్రమంలో భాగంగాఎస్ఆర్ పురం మండలం పెద్ద తయ్యూరు గ్రామంలో వెలసిన రాధా రుక్మిణీ సమేత శ్రీకృష్ణ ఆలయంలో శనివారం ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసులు అయ్యంగార్ స్వామి వారిని సుప్రభాత సేవతో మేలకొల్పి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం స్వామివారి కల్యాణోత్సవాన్ని కనుల పండుగ గా నిర్వహించారు. గ్రామస్తులు మహిళలు పాల్గొని రాధా రుక్మిణి సమేత శ్రీ కృష్ణ స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఉభయదారులుగా వెంకట ముని దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నరసింహ ఆచారి ,నంద్యాల చిరంజీవి, యార్వ ఆనంద్ రెడ్డి, రాజేష్, ధనకోటి శెట్టి, జయశంకర్ ,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.





# శ్రీకృష్ణ మందిరంలో పుష్పయాగం



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం లోని చెంచు లక్ష్మీ కాలనీలో శ్రీకృష్ణ మందిరంలో పుష్పయాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ యాగాన్ని ఉభయ దాతలుగా ఏపీ ఎన్జీఓఎస్ శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడు చల్లా చెంచు రత్నం యాదవ్-శ్యామల దంపతులు స్వీకరించగా, ఆలయ అర్చకులు వేదోక్త పద్ధతిలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

మూలవిరాట శ్రీకృష్ణ స్వామివారికి విశేష అలంకారం చేసి, సుమారు ఒక టన్ను పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు. వేద మంత్రోచ్చరణల నడుమ మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణలతో యాగం ఘనంగా జరిగింది. పుష్పయాగాన్ని తిలకించిన భక్తులు ఆధ్యాత్మిక ఉత్సాహంతో పరవశించి గోవింద నామస్మరణలు చేస్తూ స్వామిని ప్రణమిల్లారు.

# ముక్కంటికి లక్ష విరాళం



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

స్థానిక శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి కుమారదేవం గ్రామానికి చెందిన కాసాని శ్రీహరి గౌడ్ దంపతులు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శనివారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో ఏఈవో మోహన్ కు అందజేసి నిత్యాన్నదాన పథకానికి ఖర్చు చేయాల్సిందిగా సూచించారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం కల్పించారు.

# రజకులను సత్ప్రయోజకులను చేస్తా..



**ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్**

చిత్తూరు( శ్రీరంగరాజపురం) స్వర్ణసాగరం: (ఆగస్టు 16)

రజకులు సత్ప్రయోజకులు కావాలని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానని ఎంపీ దగ్గు మల్లా ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్లు తెలిపారు. చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు రూరల్ మండలం, తేనబండ రజక కాలనీనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావు , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్,.. చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సందర్శించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను తేనబండ రజకులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తాము పలు సమస్యలతో బాధపడుతున్నామనీ.., మా కడగండ్లను తీర్చాలంటూ .. వారికి మొరపెట్టుకున్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్..రజకుల ప్రతి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపుతామన్నారు. అనంతరం తేనబండ రజక కాలనీనీ కలయతిరిగి.., పరిసరాలనుక్షుణ్ణంగా పరిశీలించారు. రజకులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే వెంటమాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత తదితరులు ఉన్నారు.

స్వర్ణసాగరం



# విద్య ప్రాముఖ్యత తెలిపిన ఎస్సై నాగరాజు, ట్రైనీ ఎస్సై స్వాతి

## 80 మంది పిల్లలకు అభ్యసన సామాగ్రి పంపిణీ

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 16

రేణిగుంట మండలంలోని గురవరాజు పల్లి ఎస్టీ కాలనీ మరియు నీలాద్రి కాలనీ లో సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో దూరమేన్ వారి ఆర్థిక సహకారం తో 80 మంది పిల్లలకు అభ్యసన సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రేణిగుంట సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ గ్రామంలోని బడికి సక్రమంగా వెళ్లని పిల్లలు, బడి మానేసిన పిల్లలను గుర్తించగా వారి తల్లిదండ్రులకు కూడా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది అని తెలిపారు. పిల్లలందరూ బాగా చదువుకోవడం కొరకు ఇటువంటి సిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఎంతగానో సహకారం అందిస్తుదని ఈ సదవకాశాన్ని అందరూ ఉపయోగించుకొని ప్రతి ఒక్కరు కూడా సిర్డ్స్ సంస్థ వారు నిర్వహించే సాయంత్రం పూట టూషన్స్ కు కూడా హాజరవుతూ తమ అభ్యసన సామర్థ్యాలను పెంచుకొని చదువులో ముందంజలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట శిక్షణా సబ్ ఇన్స్పెక్టర్ స్వాతి






మాట్లాడుతూ తల్లిదండ్రులు చదువుకోకపోయినా పిల్లల్ని చదివించాలని పిల్లలకు ఆస్తి ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ విద్యను మాత్రం అందించాలని అప్పుడే వాళ్ళు ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ కూడా పనికి కాకుండా బడికి వెళ్లాలని తెలిపారు. అలాగే మీ చుట్టు పక్కల ఉన్న ప్రాంతాని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంగా ఉండాలని అలాగే సిర్డ్స్ సంస్థ ఏర్పాటు చేసినటువంటి ఈ సాయంకాలం బడులకి పిల్లలందరూ కూడా సద్విని చేసుకొని మంచి అలవాట్లు నేర్చుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రాస్ చైల్డ్ ఫండ్ ఇండియా డైరెక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ సిర్డ్స్ సంస్థ ద్వారా సాయంకాలం బడులు ఏర్పాటు చేసి విద్యను అందించడం చాలా అభినందనీయం అని తెలిపారు. సిర్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు మరుపూరి హేమశేఖర్ మాట్లాడుతూ పిల్లలకు విద్యాహక్కు చట్టం గురించి వివరిస్తూ ప్రతి బిడ్డ చదువుకోవాలని బడిఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని 6 నుండి 14 సంవత్సరాల పిల్లల చదువు కొరకు ప్రభుత్వము అన్ని సదుపాయాలు కల్పిస్తుందని అవకాశాన్ని ఉపయోగించుకొని అందరూ చదువుకోవాలని తెలియజేశారు. గ్రామంలోని పిల్లలందరికీ దాదాపు 80 మంది పిల్లలకు రాతపుస్తకాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గురువారాజుపల్లి మహిళా పోలీస్ తేజశ్వని, సిర్డ్స్ సంస్థ కో ఆర్డినేటర్ తేజోవతి, టీచర్స్, రేఖా, స్వాతి, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ తో ఉన్నత విలువలు




స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరడం వల్ల విద్యార్థులకు ఉన్నత విలువలు పెంపొందుతాయని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు అన్నారు. స్థానిక బాబు అగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఇటీవల తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపులో ఉత్తీర్ణులైన స్కౌట్స్ విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే క్రమశిక్షణ, సేవా నిరతి, దేశభక్తి వంటి ఉత్తమ లక్షణాలు అలవరిచేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో దోహదం చేస్తుందని అన్నారు. తృతీయ సోపాన్, రాజ్యపురస్కార్ వంటి సర్టిఫికెట్స్ పొందిన వారికి ఉన్నత విద్య ప్రవేశాలకు 0.05 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. షేక్ అజారుద్దీన్, ఎస్ కె. రఫీ, మునిరాజ, ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

టిడిపి సీనియర్ నేత, మాజీ కౌన్సిలర్ బీమాల మునికృష్ణ పుట్టినరోజు వేడుకలు శనివారం పట్టణంలో జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక రాజగోపురం వద్ద మునికృష్ణ స్నేహితుల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బృందమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తన పుట్టినరోజు నాడు పేదలకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని మునికృష్ణ తెలిపారు.

## వినాయక చవితి నిర్వాహకులకు నిబంధనలు తప్పనిసరి - సీఐ మంజునాథ్ రెడ్డి

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 16 :

వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక మండపాలలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రేణిగుంట రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి అన్నారు. శనివారం నాడు గాజులమండ్యం పోలీస్ పరిధిలోని సురప్పకసం, అల్లికేశం, చెంగారెడ్డి పట్టెడ, తండ్లం గ్రామాలలో ఎస్సై టివి సుధాకర్ తో సీఐ మంజునాథరెడ్డి వినాయక చవితి నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఎక్కడైనా వినాయక మండపాలు ఏర్పాటు చేసినప్పుడు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. వినాయక మండపం సేవకులు ముందస్తుగా ఆన్లైన్లో మండపం కోసం దరఖాస్తు చేసుకొని అందుకు సంబంధించిన పత్రాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో అందజేయాలని అన్నారు. మండపం నిర్వాహకులు తప్పనిసరిగా విద్యుత్తు అధికారుల అనుమతి





తీసుకోవాలని, అదేవిధంగా ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేయడం మంచిది కాదని హెచ్చరించారు. నవరాత్రులలో భాగంగా నిమజ్జన సమయంలో డీజే సౌండ్ పెట్టడానికి నిబంధనలు ప్రకారం ఎటువంటి అనుమతులు లేవన్నారు. ఎవరైనా నిబంధనలకు వ్యతిరేకంగా మండపాల వద్ద కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ఉత్సవ నిర్వాహన కమిటీలు ముఖ్య సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు విధిగా పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని అదే విధంగా నవరాత్రుల సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. వినాయక చవితి పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సీఐ మంజునాథ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వినాయక చవితి నిర్వాహకులు, సురప్పకసం గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా లోని వికలాంగులకు న్యాయం చేయాలని ధర్నా కార్యక్రమం

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 16




చిత్తూరు జిల్లాలో వికలాంగుల తొలగించిన పింఛన్లు పునరుద్దించాలని రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్ కోరారు శనివారం బంగారు-పాలెం లోని మండల సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి ముందర జిల్లా లోని వికలాంగులు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన వికలాంగుల పింఛనులను నోటీసులిచ్చి తొలగించిందని తొలగించిన వికలాంగుల పింఛన్లు పునరుద్ధరించాలని సర్టిఫికెట్ లు ఇస్తున్న డాక్టర్లు కండ్లు మూసుకొని సర్టిఫికెట్లు ఇస్తున్నారా అని వికలాంగ తత్వం వారికి కనపడలేదా అని వీరు డాక్టర్ చదువు చదివి ఉద్యోగులు పొందారా లేక లంచాలతో ఉద్యోగాలు పొందారని రాష్ట్ర వికలాంగుల అధ్యక్షులు కొనతం చంద్రశేఖర్ డిమాండ్ చేశారు అలాగే సోమవారం చిత్తూరు కలెక్టర్ ఆఫీసు వద్ద జరుగు ధర్నా కార్యక్రమం లో చిత్తూరు జిల్లా లో తొలిగించిన వికలాంగుల పింఛను దారులు పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు మురళి,చిత్తూరు జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు శివకుమార్,జిల్లా మహిళాఅధ్యక్షులు సుమతి, లీలా పతి నాయుడు జిల్లా లోని వికలాంగులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి

### -మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి





శ్రీకృష్ణ జన్మాష్టమి శుభ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఉన్న శ్రీకృష్ణ స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక పూజలు చేయించారు .ముందుగా శ్రీకృష్ణ స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చిర్రి.నాగేశ్వరరావు,యువజన విభాగం కమిటీ కార్యదర్శి కంఠా ఉదయ్ కుమార్,రామచంద్రా రెడ్డి,మాజీ బోర్డు మెంబర్స్ మున్నా రాయల్,జై శ్యామ్ రాయల్,నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్,యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, పీఎం చంద్ర,పెరుమాల చౌదరి,జీవీకే రెడ్డి,మనీ,రాము,శ్రీకాళహస్తి యాదవ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రుక్మిణి సమేత శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకం మహోత్సవం



స్వర్ణసాగరం తవణంపల్లి ఆగస్టు-16

తవణంపల్లి మండల పరిధిలోని గల్లా వాళ్లపూరు గ్రామంలో కొత్తగా నిర్మించిన రుక్మిణి సమేత శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టలు అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా నాలుగు గంటలకు కుంభాభిషేకం ఏడు గంటలకు గణపతి పూజ తొమ్మిది గంటలకు నవగ్రహ పూజ, గోపూజ, కలశ ప్రదక్షిణ 10 గంటలకు అభిషేకం, 12 అన్నదాన కార్యక్రమం, మధ్యాహ్నం మూడు గంటలకు కళ్యాణోత్సవం, అనంతరం ఊంజల సేవ, ఏడు గంటలకు ఉత్సవ విగ్రహాలతో పురవీధుల గుండా ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు చుట్టుపక్కల గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు దేవుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉదయదారులుగా గ్రామస్తులు, గ్రామయూత్ వ్యవహరించారు.

## అసాంఘిక కలాపాలపై నిఘా



స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణం, శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉక్కు పాదం మోపుతామని శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంతో పాటు శివారు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో శనివారం నిఘా ఉంచారు. ట్రాఫిక్ సమస్య పైనా దృష్టి సారించారు. ఇకపై శ్రీకాళహస్తి పట్టణం, శివారు ప్రాంతాల్లో నిఘా కెమెరాల నీడలో ఉంటాయనీ, నేరస్తులు తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. సీఐలు గోపి, నాగార్జున రెడ్డి, తిమ్మయ్య, ఎస్ఐలు నరసింహులు, బలరాం, పిఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పెట్టి' ఉంది జాగ్రత్త




స్వర్ణసాగరం-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తున్నామనీ, సిబ్బంది తస్మాత్ జాగ్రత్తని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ హెచ్చరించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో శనివారం ఆమె ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో రోగులకందుతున్న వైద్యం, మౌలిక వసతులు, వైద్యులు, సిబ్బంది పనితీరు పట్ల ఎలాంటి అభ్యంతరాలున్నా ఫిర్యాదును రాసి పెట్టెలో వేయాల్సిందిగా సూచించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తరచూ ఫిర్యాదులు పెట్టిన తెరిచి రోగులు, వారి బంధువుల నుంచి ఏమైనా ఫిర్యాదులు వచ్చి ఉంటే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

## గంజాయి తరలిస్తూ ఇద్దరు అరెస్ట్

స్వర్ణ సాగరం- తొట్టంబేడు,



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని కొత్తకండ్రిగ వద్ద గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను తొట్టంబేడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు కొత్తకండ్రిగ గ్రామ పరిధిలోని తెలుగుగంగ కాలవ సమీపంలో సలీం, అల్లా బకాష్ అనే ఇద్దరు వ్యక్తులు గంజాయిని ప్యాకింగ్ చేస్తుండగా ప్రత్యేక బృందం దాడి చేసింది. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని, నిందితుల వద్ద ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, నిందితులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తిరంగా ర్యాలీలు, ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాలు కార్యక్రమం విజయవంతం



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచనలుతో 15న పంద్రాగస్తు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను గత వారం రోజులు నుంచి బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు శ్రీ సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీ కోలా ఆనంద్ గార్ల సహాయ సహకారాలతో తిరుపతి జిల్లాలోని 47 మండలాల్లో తిరంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ కలిసి తిరుపతి జిల్లా లో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాలు పేరుతో ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాలు ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఆయా మండలాల పరిధిలో తిరంగా ర్యాలీలు అంగరంగ వైభవంగా అంబరాన్నితాకే విధంగా మువ్వన్నెల జెండాలు చేత పట్టుకొని పురవీధుల్లో త్రివర్ణమయంతో కోలాహలంగా ర్యాలీలు నిర్వహించి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో విజయవంతం కోసం కృషి చేసిన తిరుపతి జిల్లా బీజేపీ నేతలు సామంచి శ్రీనివాస్, సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, కోలా ఆనంద్,ముని సుబ్రమణ్యం, అజయ్, ఎస్ ఎస్ నాయుడు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీమతి ప్రశాంతి రాజు, ప్రసాద్ చౌదరిలతో పాటు బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల కమిటీ జిల్లా కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి

## జయచంద్ర రెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండిగ మండలం వేస్టు వరత్తూరు గ్రామ-స్తులైన కీర్తిశేషులు తిరిమెల్ల జయ చంద్రారెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు తిరిమెళ్ళ సురేందర కుమార్ రెడ్డి తిరుచానూరులో యోగి మల్లవరం లోని శివాలయము లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతుల రాజకుమార్ ప్రముఖ న్యాయవాది రాజగోపాల్, జర్నలిస్టు తులసీరామ్, అక్కుర్తి ఆనంద్ రెడ్డి ,మరియు ఆలయానికి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన శ్రీకాళహస్తిలోని రోటరీ క్లబ్ ఆవరణలో శ్రీ వినాయక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 28 సంవత్సరముల లాగానే ఈ ఏడాది కూడా నాలుగు జిల్లాలలోని పలు గ్రామాలకు వినాయక విగ్రహాలను అందించడం జరుగుతుందన్నారు అందుకు సంబంధించిన టోకన్స్ను ఆరోజు భక్తులకు అందించడం జరుగుతుందన్నారు. మా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వినాయక విగ్రహాలను అందుకునే భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.

# శ్రీకృష్ణాష్టమి వేడుకలలో టీడీపీ బి.సి విభాగం నాయకులు

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా శ్రీకాళహస్తి ప్రాంతీయ వైద్యశాల పక్కన ఉన్న శ్రీకృష్ణ మందిరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి,చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి దివ్యాశీస్సులు అందించమని ప్రార్థించారు. ధర్మ సంస్థాపనార్థం భువిమీద అవతరించి, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ గావించిన అవతార పురుషుడైన శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతతో రాజనీతి, స్నేహధర్మం, స్వజన రక్షణ, శాంతి, బోధించి జగద్గురువుగా వినుతికెక్కాడని ప్రస్తుతించారు. సమస్త జీవుల పట్ల, ప్రకృతి పట్ల శ్రీకృష్ణుడు చూపించిన ఆదరణ మనిషి కర్తవ్యాన్ని బోధిస్తుందని, గోవుల కాపరిగా వాటిని సంరక్షించిన తీరు మరింత ప్రత్యేకంగా చెప్పుకోవాలని, నేటికీ శ్రీకృష్ణుడి ప్రతిమలో చాలా చోట్ల గోవు మనకు కనిపించడం జీవులతో శ్రీకృష్ణుడికి ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డివారి గురవారెడ్డి, కార్యదర్శి



డా. జి. దశరథాచారి, మిన్నల్ రవి, బి.సి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. యం. ఉమేష్ రావు, కామేష్ యాదవ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నారాయణ యాదవ్, రామకృష్ణ యాదవ్, దొరైరాజ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాఘవులు యాదవ్, సుధాకర్, బత్తెయ్య, సుబ్బు, సోమశేఖర్, మురగయ్య, నరసింహా రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహ ఉత్సవ కమిటీలతో పేట సిఐ సమీక్ష

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఆగస్ట్ :

ఆగస్ట్ 27న వినాయక చవితి పండుగ నేపథ్యంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులతో సూళ్లూరుపేట సీఐ భద్రతా సమీక్ష నిర్వహించారు. సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో శనివారం ఉదయం సిఐ యం. మురళీకృష్ణ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవ కమిటీలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు ప్రతిష్టించే ప్రతి ఒక్కరూ భద్రతా ప్రమాణాలను పాటించాలో ట్రాఫిక్కు అంతరాయం కలిగించకుండా ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శబ్ద కాలుష్యం నివారణలో భాగంగా సౌండ్ బాక్స్ ఏర్పాటు చేసుకుని ప్రతి ఒక్కరూ అనుమతులు తీసుకోవాలని తెలిప్యారు,డీజేల పై నిషేధం ఉందని వెల్లడించారు. విగ్రహ మండపాల వద్దా శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉత్సవ కమిటీలదే పూర్తి బాధ్యత వహించాలంటు సూచించారు. రాత్రి పది దాటితే విగ్రహ మండపాల వద్ద నృత్యలు, డాన్సులు నిర్వహించరాదని సమయపాలన పాటించాలని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకుంటూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు నియమాలను పాటించాలి. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్న శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన,ప్రజల పట్ల అసభ్యతను ఎవరైనా వహించిన కఠిన చర్యలు తప్పవని ఉత్సవ కమిటీలకు తెలిపిన సూళ్లూరుపేట సీఐ యం. మురళీకృష్ణ. విగ్రహాలు నిమజ్జనం పై పూర్తి సమాచారాన్ని పట్టణ పోలీస్ స్టేషన్లో అందించాలని తెలిప్యారు.





## గుడిపాల పంచాయతీ అరుంధతీపురంగ్రామంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### పట్టు వస్త్రాలు ధరించిన గ్రామ ప్రజలు

స్వర్ణ సాగరం గుడిపాల ఆగష్టు 16

గుడిపాల పంచాయతీలో యుండు అరుంధతీపురం లోని శ్రీ కృష్ణ మందిరంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జి జే యం ఫౌండేసన్ చేర్మెన్ చెన్నాకేశవులు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు మాదిగ సంఘం నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్ద ఇరువారం జయదేవరాయలు ఆశీర్వదించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,మాజీ జడ్పీటీసీ బాలాజీ నాయుడు గ్రామ పెద్దలు ఇరువారం జయ దేవరాయలు గ్రామ ప్రజలు బాబు దొరయ్య ఇరువారం జనార్ధన్ ఇరువారం గిరి కేశవ్ అందరు కలసి అతివైభావంగా కనివిని ఎరుగని విధంగా బానసంచాలతో డ్రమ్స్ డాన్స్ తో అరుంధతీపురంలో ఘంణంగా జరుపుకోన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుల గ్రామ శ్రీ కృష్ణ యూత్ సోదరులు పాల్గొన్నారు.






స్వర్ణసాగరం





# కూలీ' సినిమాకు రెమ్యునరేషన్ తీసుకోలేదు: స్టార్ హీరో

రజినీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన చిత్రం 'కూలీ'... ప్రపంచవ్యాప్తంగా తాజాగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తుంది. ఇందులో భారీ తారాగణమే ఉంది. అయితే, సినిమా క్లైమాక్స్‌లో ఆమిర్ ఖాన్ పాత్ర చాలా ప్రత్యేకంగా కనిపిస్తుంది. సుమారు 10 నిమిషాలకు పైగా ఉన్న ఆ సీన్ కోసం ఆయన ఏకంగా రూ. 20 కోట్లు రెమ్యునరేషన్ తీసకున్నట్లు వార్తలు వచ్చాయి. దీంతో తాజాగా ఆమిర్ రియాక్ట్ అయ్యారు. కూలీ సినిమాలో ప్రత్యేక పాత్రలో కనిపించిన ఆమిర్ ఖాన్ తన రెమ్యునరేషన్ గురించి తాజాగా రియాక్ట్ అయ్యారు. ఈ చిత్రం కోసం తాను డబ్బు తీసుకోలేదని చెప్పాడు. కేవలం రజనీకాంత్ కోసం మాత్రమే ఇందులో నటించానని తెలిపాడు. ఆపై కూలీ చిత్ర యూనిట్ మీద ఉన్న ప్రేమ వల్ల జీరో రెమ్యునరేషన్‌తో తన రోల్ పూర్తి చేసినట్లు చెప్పుకొచ్చాడు. రజనీకాంత్ మీద ఉన్న ప్రేమ వల్ల కూలీ సినిమా కథ కూడా వినకుండా ఓకే చెప్పానని ఆమిర్‌ఖాన్ గుర్తుచేశాడు. తన కెరీర్‌లో చాలా సంవత్సరాల తర్వాత మొదటిసారి స్క్రిప్ట్ వినకుండా ఒక సినిమాకు ఓకే చెప్పానన్నాడు. భారీ యాక్షన్ థ్రిల్లర్ కూలీ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతుంది. మొదటిరోజు ఏకంగా రూ. 151 కోట్ల గ్రాస్ రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. రెండురోజుల్లో రూ. 230 కోట్ల గ్రాస్ దాటినట్లు తెలుస్తోంది. ఇందులో రజనీకాంత్‌తో పాటు నాగార్జున, శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, సత్యరాజ్, రచితా రామ్ ప్రధాన పాత్రల్లో నటించారు.




## పవన్ కళ్యాణ్ 'ఓజీ' నుంచి కన్మణి పరిచయం

అగ్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ' 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ కథానాయికను పరిచయం చేశారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా ప్రియాంక మోహన్ నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె పాత్రను పరిచయం చేసింది చిత్రబృందం. ఈ సినిమాలో ప్రియాంక కన్మణి అనే పాత్రలో కనిపించబోతుంది.

# అన్ని వర్గాలను ఆకట్టుకునేలా 'ఫ్రెండ్లీ ఘోస్ట్'



సత్యం రాజేష్ , రియా సచ్యదేవ్ ప్రధాన పాత్రలుగా తెరకెక్కుతున్న చిత్రం ఫ్రెండ్లీ ఘోస్ట్. సస్పెన్స్ తో పాటు కామిడికి పెద్ద పీట వేస్తూ దర్శకుడు జి.మధు సూధన్ రెడ్డి ఈ సినిమాను రూపొందించారు.ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ ను హీరో మంచు మనోజ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ... "మంచి కాన్సెప్ట్ తో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించే విధంగా ఫ్రెండ్లి ఘోస్ట్ సినిమా త్వరలో థియేటర్స్ లో రాబోతోంది. ఈ సినిమా విజయం సాధించి హీరో రాజేష్ కు నిర్మాత విశ్వనాథ్‌కి, డైరెక్టర్ జి.మధు సూధన్ రెడ్డికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నా" అన్నారు. భీమ్స్ సంగీతం అందించిన ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, వెన్నెల కిషోర్, మధు నందన్, చమ్మక్ చంద్ర, 30 ఇయర్స్ పృథ్వి తదితరులు ముఖ్య పాత్రలో నటించారు. షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా నుండి సాంగ్స్, టీజర్, ట్రైలర్ త్వరలో రాబోతున్నాయి. ఆడియన్స్ కు తప్పకుండా ఫ్రెండ్లీ ఘోస్ట్ సినిమాను ఆదరిస్తారని నమ్మకం ఉందని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు.



# కెరీర్ ఆరంభంలో ఏది పడితే అది చేసి చేతులు కాల్చుకున్న నటి మధు శాలిని

తెలుగులో చేసింది కొన్ని సినిమాలే అయిన నటిగా మంచి గుర్తింపును తెచ్చుకుంది నటి మధు శాలిని. ఇప్పుడు ఆమె సమర్పకురాలిగా రాబోతున్న చిత్రం 'కన్యాకుమారి'. 'అన్ ఆర్గానిక్ ప్రేమకథ' అనేది ఉపశీర్షిక. ఈ సినిమాలో గీత్ సైనీ, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తుండగా.. సృజన్ అట్టాడ స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మించారు. అ చిత్రం వినాయక చవితి కానుకగా.. ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రమోషన్స్‌లో భాగాంగా నేడు ప్రెస్ మీట్ నిర్వహించింది. అయితే ఈ ప్రెస్ మీట్‌లో నటి మధు శాలినిని సినిమాలు ఎందుకు చేయట్లేదు అని మీడియా ప్రశ్నించగా.. ఆసక్తికర సమాధానమిచ్చింది. మధు శాలిని మాట్లాడుతూ.. నన్ను అందరు అడుగుతున్నారు టాలీవుడ్‌లో ఎందుకు గ్యాప్ వచ్చింది అని. దీనికి కారణం నా చంచల స్వభావం (%ఖీఊఎ౧శ్రీవ అఖ్బతీవ%). అస్థిరంగా ఉండడం వలన.. కెరీర్ మొదట్లో ఏ సినిమా పడితే అది ఓకే చేసి చేతులు కాల్చుకున్నా. దీంతో నాకు అర్థం అయ్యింది ఏమిటంటే ఏది పడితే అది చేయకుడదు. మనకు నచ్చితేనే చేయాలి అనుకున్నాను. ఆ తర్వాత చాలా సినిమాలు వదిలేశాను. చివరిగా నేను తెలుగులో థియేట్రికల్‌గా నటించింది గుఢచారి సినిమానే. తర్వాత పలు వెబ్ సిరీస్‌లలో కనిపించాను. ప్రస్తుతం ఇతర భాషలలో చేయడం వలన తెలుగులో సినిమాలు చేయట్లేదు అంతే తప్ప వేరే కారణం లేదు. తెలుగు వారికి దగ్గరిగా ఉండాలనే కన్యాకుమారి సినిమాను విడుదల చేయబోతున్నాను అంటూ మధు శాలిని చెప్పుకోచ్చింది.




## మారణహోమం తలపించేలా 'బెంగాల్ ఫైల్స్' ట్రైలర్

'ది కశ్మీర్ ఫైల్స్'(2022) సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు సొంతం చేసుకున్నారు దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి ఈ సినిమా తర్వాత ఆయన తెరకెక్కిస్తున్న చిత్రం 'బెంగాల్ ఫైల్స్'.. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్‌లు అందరినీ ఆకర్షించాయి. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, దర్శన్ కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో బెంగాల్‌లో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను దేశ ప్రజలకు చూపించేలా ఈ చిత్ర కథనం ఉంటుంది. సెప్టెంబర్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ విడుదల కానుంది.